మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

విలేకరులు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేకరులు కావలెను.
(అనుభవం గల వారికి ప్రాధాన్యత)
ప్రజావాణి
Ph:9440032006

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 26.03.2026 | సంపుటి : 01 | సంచిక : 79 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 26.03.2026 | Volume : 01 | Issue : 79 | Pages : 08 | Cost : 2/- |

- ఆంధ్రాలో మద్యం ఉత్పత్తులు అట.. తెలంగాణకు రవాణా అయితే మాకేంటి..?
- సంచలనం కలిగించిన మన సమగ్ర ప్రజావాణి కథనం..
- ఉలుకు పలుకు లేని తెలంగాణ అధికారులు
- ప్లాంటు ఉత్పత్తులు ఇ క్కడ... అక్రమ రవాణా నిజమే కానీ... అది తెలంగాణ ప్రభుత్వ అధికారులు చూసుకోవాలట..
- ఆశ్చర్యం కలిగిస్తున్న ఆంధ్రా అధికారుల తీరు
- మొన్న కల్తీ పాల ఘటన ... నేడు తెలంగాణకు మద్యం వ్యర్థాల అక్రమ దందా
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి
- ఆ వ్యవహారంలో నిశ్శబ్దంగా వ్యవహరిస్తున్న పంచాయతీరాజ్ శాఖ
- అయోమయం అగమ్య గోచరం... ఇదేమి తీరు అధ్యక్షా...?

## మద్యం వ్యర్థాల దందాలలో వెలుగు చూస్తున్న

# అవినీతి


ప్రజావాణి
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
ఆంధ్రా నుండి తెలంగాణలో ఓ జిల్లాకు చేరుతున్న
బీర్ల వ్యర్థాలు..?




జనరల్ న్యూస్
చిరుధాన్యాల ప్రాసెస్ అట.. వ్యర్థాల దందాపై ప్రశ్నిస్తే ఉలిక్కిపడుతున్న అధికారులు...?

**మన సమగ్ర ప్రజావాణి నిఘా విభాగం ప్రత్యేక కథనం..3**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని కీసర సమీపంలో గండేపల్లి ఓ బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ మద్యం ఉత్పత్తులను తయారు చేస్తుంది. నందిగామ మండల పరిధిలోని పెద్దవరంలో పంచాయతీ పరిధిలో క్రక్స్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి మద్యం ముడి సరుకు కంచికచర్ల మండలం కీసర సమీపంలోని గండేపల్లి ఓ కార్పొరేట్ సంస్థకు బీర్లు ఇతర మద్యం ఉత్పత్తులను తయారు చేసేందుకు గాను సరఫరా చేస్తూ ఉంటారు. బీర్లు ఇతర ఉత్పత్తుల సమయంలో పలు లిక్విడ్లు కలిసిన వ్యర్థాలను అక్రమంగా తరలిస్తూ లక్షలాది రూపాయలు వెనకేసుకుంటు న్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా ఈ వ్యర్థాలను కొందరు దళారులు బ్రోకర్లు ఏజెంట్లు వ్యాపారులు అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారమే ధ్యేయంగా వ్యవహరిస్తూ తెలంగాణ లోని సూర్యాపేట కోదాడ ఖమ్మం జిల్లాలోని పలు పాల డైరీల నిర్వాహకులకు పశువులకు ఫీడుగా ఉపయోగించే దుకుగాను అక్రమ రవాణా చేస్తూ నిత్యం లక్షలాది రూపాయలు కొల్లగొడుతున్నారనేది బహిరంగ రహస్యమే అయినప్పటికీ సంబంధిత రోడ్డు రవాణా ఆహార తనిఖీ ప్రజా ఆరోగ్య పోలీస్ రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖ లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అక్రమ దందాకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారనే ఆరోపణలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల ప్రజలు ఆరోగ్య నిపుణులు సామాజిక కార్యకర్తలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కంచికచర్ల మీదుగా జగ్గయ్యపేట తెలంగాణలోని కోదాడ సూర్యాపేట ఖమ్మం ప్రాంతాలకు నిత్యం నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్న సంబంధిత శాఖల అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడం విశేషం.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కల్తీ పాల ఘటనలో అమాయకులు సుమారు 17 మంది మరణించిన వ్యవహారం ఆంధ్ర తెలంగాణలో సంచలనం కలిగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మద్యం వ్యర్థాల దళారులు ఏజెంట్లు వ్యాపారులు తెలంగాణలోని కోదాడ సూర్యాపేట ఖమ్మం తదితర ప్రాంతాలకు మద్యం వ్యర్థాలను పట్టపగలు మిట్ట మధ్యాహ్నం అర్ధరాత్రి అని తేడా లేకుండా విచ్చలవిడిగా రవాణా చేయటం అధికారుల పనితీరుకు నిదర్శనంగా మారిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

- **క్షేత్రస్థాయిలో పరిశీలించిన నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి**

అక్రమ మద్యం వ్యర్థాల వ్యాపారం అక్రమ రవాణాపై మన సమగ్ర ప్రజావాణి తెలుగు దినపత్రిక ఇటీవల వరుస కథనాలు అందించిన నేపథ్యంలో ఎట్టకేలకు బుధవారం మధ్యాహ్నం నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి పెద్దవరం కంచికచర్ల మండల పరిధిలోని గండేపల్లి లిక్కర్ కంపెనీ పరిసరాలను పరిశీలించారు.

- **ఖమ్మం జిల్లాలో నిశ్శబ్దం..?**

**ఆంధ్రలో తడపడుతున్న అధికారులు**

- **పత్తాలేని ఫుడ్ సేఫ్టీ అధికారులు.. మల్ల గుల్లలు పడుతున్న పశుసంవర్ధక శాఖ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు..**
- **దేగ కళ్ళతో పర్యవేక్షణ చేస్తున్న ప్రైవేటు సిబ్బంది..?**

**సంచలన కథనాలకు..**
**"ఉలిక్కిపడుతూ" ఆరాలు తీస్తున్న కొందరు...?**

- **అటవీ భూముల ఆక్రమణ.. అక్రమ వ్యర్థాలు వ్యాపారం. అగ్ని ప్రమాదాల గత చరిత్ర.. లాంటి మరికొన్ని సమగ్ర వివరాలతో తరువాయి భాగం..4లో.. వేచి చూడండి...!**

# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

### - 27న శ్రీరామనవమి రోజు పార్టీ పేరు ప్రకటన



**హైదరాబాద్,మార్చి 25:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి.

మిగతా2లో...


2లో

# ఆశావర్కర్ల జీతాలపై హామీ మరిచారా?

### - అసెంబ్లీలో ప్రశ్నించిన హరీష్ రావు

## రాష్ట్రంలో పెట్రోలు,డీజిల్

# కొరత లేదు

### డీలర్లు స్వయంగా ప్రకటన చేశారు
### కొందరు కావాలనే పుకార్ల వ్యాప్తి
### కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి


2లో

# ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

- **ఇరాన్‌ను సైనికంగా అంతమొందించాం**
- **అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన**

**వాషింగ్టన్,25 :**ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచా మని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనిక పరంగా అంతమొం దించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీకరించిందని

మిగతా2లో...



# పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేలకు కేసు

### - స్పీకర్‌తో సహా ఏడుగురికి హైకోర్టు నోటీసులు


2లో

మన సమస్య
ప్రజావాణి
తెలుగు డైలీ



# స్థిరంగానే భారత్ ఇంధన భద్రత

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, కాంగ్రెస్ నేతలు ముకుల్ వాస్నిక్, తారిఖ్ అన్వర్, సమాజ్‌వాదీ పార్టీ నేతలు ధర్మేంద్ర యాదవ్,జావెద్ అలీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, ఎల్‌జేపీ నేత అరుణ్ భారతి, డీఎంకే నేత పి.విల్సన్, ఆప్ ఎం సంజయ్ సింగ్, జేడీయూ నేత రాజీవ్ సింగ్, సంజయ్ ఝా తదితరులు పాల్గొన్నారు. టీఎంసీ నుంచి ఎవరూ హాజరుకాలేదు. అఖిలపక్ష సమావేశానంతరం కిరణ్ రిజిజు మాట్లాడుతూ, సమావేశంలో అన్ని పార్టీలు చురుకుగా పాల్గొన్నాయని, ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధం, భారత్‌పై దాని ప్రభావంపై సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశాయని తెలిపారు. ప్రభుత్వం సమగ్రంగా, సంపూర్ణంగా స్పందించిందని, విపక్షాలందరి ప్రశ్నలన్నింటికీ సంతృప్తికరంగా సమాధానాలి చ్చిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని సమర్ధవంతగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వానికి మద్దతుగా నిలబడతామని విపక్ష పార్టీలు హామీనిచ్చాయని చెప్పారు. 'ప్రస్తుత సంక్షోభ సమయంలో పరిస్థితికి అనుగుణంగా ప్రభుత్వం తీసుకునే చర్యలకు సమష్టిగా మద్దతు ఇస్తామని విపక్షాలు తెలిపాయి' అని రిజిజు వివరించారు. కాగా, దేశంలో ఇంధన భద్రత స్థిరంగా, దేశ ఇంధన అవసరాలకు సరిపడా ఉందని అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వం పేర్కొన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. సరకు కోసం అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడంతో పాటు వివిధ దేశాలతో సంప్రదింపులు సాగిస్తున్నామని, నిరంతరాయ ఇంధన సరఫరాకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు పేర్కొన్నాయి. ఎల్‌జీపీ లభ్యత, హోర్ముజ్ జలసంధి మీదుగా షిప్‌మెంట్‌పై సమావేశంలో విపక్షాల ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే పరిస్థితి అదుపులోనే ఉందని, మరో నాలుగైదు రోజుల్లో నాలుగు నౌకలు పోర్టుకు చేరుకుంటాయని ప్రభుత్వం తెలిపింది. ఎలాంటి ఇంధన కొరత లేదని, తగినన్ని నిల్వలు ఉన్నాయని వివరించింది. అఖిలపక్షానికి హాజరైన అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, విపక్షాలతో ఏ సమయంలోనైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది. దేశ ప్రజల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విపక్షాలతో చర్చలకు తలుపులు తెరిచే ఉంటాయని రాజ్‌నాథ్ అఖిలపక్ష సమావేశంలో పేర్కొన్నారు. యుద్ధంతో తలెత్తిన పరిణామాలు, ఇంధన భద్రతపై ఆందోళనలు, ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను విదేశాంగ కార్యదర్శి మిస్రీ అఖిల పక్ష నేతలకు వివరించారు. మొత్తం మీద.. పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, దేశీయంగా ప్రజల ఆందోళనలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే సందేశాన్ని అఖిలపక్ష సమావేశం ఇచ్చింది.

# రాష్ట్రంలో పెట్రోల్, గ్యాస్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

రెగ్యులర్‌గా కొనుగోలు చేసే దాని కంటే, ఎక్కువగా కొని నిల్వ చేయవద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. బంకుల వద్దకు వచ్చే చివరి వాహనదా దారునికి కూడా పెట్రోల్, గ్యాస్ దొరుకుతుందనే భరోసా కల్పించాలని అధికారులు, ఏజెన్సీ లను ఆదేశించారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచుటకు రెగ్యులర్ గా ప్రెస్ బ్రీఫింగ్స్ ఇవ్వాలని సూచించారు. బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. పెట్రోల్, గ్యాస్ ఏజెన్సీ లకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ స్టాక్ రాష్ట్రంలో ఉందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సివిల్ సప్లై శాఖ మొత్తం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. ప్రజలు రూమర్స్, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రమ్స్, కంటైనర్లలో పెద్ద ఎత్తున ఇంధనం నిల్వ చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని చెప్పారు. పెట్రోల్ బంక్‌లు అనవసరంగా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, చెన్నై వంటి నగరాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే బంక్‌లకు ఎలాంటి క్రెడిట్ సమస్యలు లేవని, సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కమిషనర్ కర్ణన్, పోలీసు కమిషనర్లు సజ్జన్నార్, సుధీర్ బాబు, ఆయిల్ కంపెనీల ఏజెన్సీల ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

**హైదరాబాద్,మార్చి 25 :** గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. శాసనసభలో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే, ఆ ఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ అసంపూర్తి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. ఇక గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లను ఇప్పటికీ లబ్ధిదారులు స్వాధీనం చేసుకోలేదని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేయగా, అందులో 6 వేల మంది ఇళ్లను ఆక్యుపై చేసుకున్నారని చెప్పారు. మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్ధిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎంత ఖర్చు అయినా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా త్వరలో లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలో హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. 99 రోజుల ప్రణాళికలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు కేటాయిస్తామని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎన్ని ఉన్నాయి? వాటిలో ఎన్ని పూర్తయ్యాయి? ఇంకా ఎన్ని పూర్తి కావాల్సి ఉందనే దానిపై తమ వద్ద సమాచారం ఉందన్నారు. ఎమ్మెల్యే కె. వెంకటరమణా రెడ్డి జోక్యం చేసుకుంటూ.. ఇందిరమ్మ ఇల్లు మంచి పథకమన్నారు. వీటి వల్ల పేదలకు లబ్ది జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కట్టిన డబుల్ బెడ్ రూం ఇల్లు నాసిరకంగా ఉండడంతో శిథిలావస్థకు చేరాయని విమర్శించారు. ఇప్పటికే పూర్తయి ఎవరికి కేటాయించని డబుల్ బెడ్ రూం ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి జోక్యం లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.గ్రేటర్ హైదరాబాద్‌లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు.జాయింట్ ఫ్యామిలీని రీ ఎంక్వరీ చేసి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వానికి ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు బడ్జెట్‌లో రూ. 5 వేల కోట్లు కేటాయించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇంకా పూర్తి కాని వాటికే ఈ రూ.5 వేల కోట్లు సరిపోవని చెప్పారు. వచ్చే ఏడాది కేటాయించిన ఇళ్లకు నిధులు ఎలా ఇస్తారంటూ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇంతలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని.. పల్లా రాజేశ్వర్ రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

**జగిత్యాల,మార్చి 25 :** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షు డు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొ క్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచ నలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సహహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్



(మొదటి పేజీ తరువాయి)

యంత్రాంగం అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో ఉన్నా.. బ్యాంక్ ద్వారా అధికారికంగా నిధులు బదిలీ చేసిన ఫార్ములా–ఈ అంశం మీద మాత్రమే కేసు పెట్టగలిగారని తెలిపారు. ఈ ఏసీబీ ఛార్జ్‌షీట్ రేవంత్ ప్రభుత్వం ఎంత నిస్పృహలో ఉందో చూపించడమే కాకుండా, మా హయాంలో జరిగిన మచ్చలేని పాలనకు సర్టిఫికేట్ లాంటిదని ఆయన స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని ఈ ఛార్జ్‌షీట్ ద్వారా స్పష్టం అవుతోందని కేటీఆర్ తెలిపారు. కేవలం అభివృద్దే లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపామని స్పష్టం చేశారు. ఫార్ములా–ఈ రేస్ ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల సరసన నిలిపేందుకు ఉపయోగించిన ?49 కోట్ల బ్యాంక్–టు–బ్యాంక్ నిధుల బదిలీని కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్ అంటుందా? అని ప్రశ్నించారు. స్కాంగ్రెస్ నాయకులారా.. రండి చూసుకుందామని సవాలు విసిరారు.

# ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

(మొదటి పేజీ తరువాయి)

కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్ మీదుగా చక్కర్లు కొడుతున్నాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే.. అమెరికా ఏదైనా చేయగలదు' అని ట్రంప్ చెప్పారు. మరోవైపు ఇరాన్.. అమెరికాకు హోర్ముజ్ జలసంధికి సంబంధించి ఓ పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ట్రంప్ తెలిపారు. అయితే.. ఆ బహుమతి ఏంటనే వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. అది చాలా విలువైన గిఫ్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే.. ట్రంప్ వ్యాఖ్యాలను పూర్తిగా తోసిపుచ్చింది ఇరాన్. అమెరికాతో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలతో కలిసి ఇరాన్.. అమెరికాతో మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడినట్టు పాక్ మీడియా సంస్థలు వెల్లడించినట్టు సమాచారం. మరోవైపు.. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్.. ఇరాన్‌పై దాడులను కొనసాగించాలని ట్రంప్‌ను కోరినట్టు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో రాసుకొచ్చింది. యుద్ధానికి ట్రంప్ 5 రోజుల విరామం ప్రకటించి నప్పటికీ.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియా బాలిస్టిక్ క్షిపణి ఇరాన్‌కు చెందిన 6 డ్రోన్‌లను కూల్చివేసింది. తూర్పు ప్రావిన్సులో తమ వాయు రక్షణ వ్యవస్థ ఒక బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఆ వివరాల ప్రకారం.. అదే ప్రాంతంలో కనీసం 6 డ్రోన్‌లను కూల్చివేసినట్టు సమాచారం. ఇజ్రాయెల్, కువైట్ దేశాలపైనా ఇరాన్ డ్రోన్ల దాడి కొనసాగిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.

# ఆశావర్కర్ల జీతాలపై హామీ మరిచారా?

**హైదరాబాద్,మార్చి 25 :** ఎన్నికల సందర్భంగా ఓట్లు దండుకోవడం కోసం అలవిమాలిన హామీలు ఇచ్చి ఇప్పుడు మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీష్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ వేదికగా సర్కారుపై నిప్పులు చెరిగారు. ఆశావర్కర్లకు రూ.18 వేల వేతనం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాడు తన ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్నదని ఆయన గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ తన మానిఫెస్టోలో పేర్కొన్న మేరకు ఆశా వర్కర్లకు రూ.18 వేల కనీస వేతనం ఎప్పటి నుంచి ఇస్తుందని ప్రశ్నించారు. గత వారం రోజులుగా ఆశా వర్కర్లు ధర్నా చేస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారం వారికి రూ.18 వేల కనీస వేతనం ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్‌ను కూడా బంద్ చేశారని విమర్శించారు. దాంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు 20 శాతం తగ్గాయని చెప్పారు. దీనిపై ప్రభుత్వ చర్యలు ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్‌ను ఎప్పటి నుంచి తిరిగి ప్రారంభిస్తారో చెప్పాలని నిలదీశారు.

# రాష్ట్రంలో పెట్రోలు,డీజిల్ కొరత లేదు

**హైదరాబాద్,మార్చి 25 :** తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయంటూ.. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని, ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వాహనదారులు రోజువారీ అవసరాల మేరకు.. పెట్రోలు, డీజిల్‌ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ.. 'అమెరికా, ఇజ్రాయిల్ ? ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడిందంటూ సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు. ఇండియన్ ఆయిల్, హెచ్ పీసీఎల్, బీపీసీఎల్ వంటి అన్ని పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీల వద్ద అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉంది. పెట్రోలు, డీజిల్ సరఫరాలోనూ లోపం లేదు. రాష్ట్ర అవసరాలకు సరిపడా పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. ఇదే విషయాన్ని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోషియేషన్ కూడా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మి చాలా మంది పెట్రోలు బంకుల వద్దకు పరుగులు తీస్తూ అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో కొన్ని పెట్రోలు బంకుల్లో తాత్కాలికంగా కొరత ఏర్పడుతోంది. ఇదే అదనుగా కొంతమంది కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ దందాకు పాల్పడే ప్రమాదం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులను నమ్మొద్దని ప్రజలకు విజ&ఝప్తి చేస్తున్నా' అని అన్నారు.

# పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేలకు కేసు

**హైదరాబాద్,మార్చి 25 :** పార్టీ మారలేదన్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సైతం కోర్టు నోటీసులు ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని ఇటీవల అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై ఈ రోజు విచారణ జరిగింది. దాంతో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఎమ్మెల్యేలతోపాటు స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. నోటీసులు జారీ చేసిన జాబితాలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికేపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్ రావు ఉన్నారు. ఏప్రిల్ 16వ తేదీ ఈ కేసు విచారణను వాయిదా వేసింది.

# 28న ఎపి అసెంబ్లీ ప్రత్యేక సమావేశం




**అమరావతి,మార్చి 25 :** ఈ నెల 28వ తేదీన ఏపీ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఈ మేరకు సమావేశం నిర్వహిస్తున్నట్లు నోటిఫికేషన్ విడుదల అయింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేశారు. 28వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయనుంది. అసెంబ్లీ ఆమోదించిన ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదన్నది పార్లమెంట్ రికార్డుల్లో స్పష్టంగా ఉండేలా కేంద్రం ద్వారా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాలకు కేంద్రం నుంచి రూ.15 వేలకోట్లు, హడ్కో ద్వారా మరో రూ.11 వేలకోట్లు సమకూరుస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. అమరావతితో అసెంబ్లీ, హైకోర్టు, ఐదు టవర్ల ఐకానిక్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, ప్రజలు పైకి వెళ్లి నగరం మొత్తాన్ని చూడవచ్చని తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు చల్లని మజ్జిగ పంపిణీ





**రాయికల్:మార్చి 25 (ప్రజావాణి):**ఎండల తీవ్రత దృష్ట్యా రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామ శివారులోని నల్లగుట్ట వద్ద ఫారం పండ్ పనిచేస్తున్న ఉపాధిహామీ పథకం కూలీలకు రాయికల్ శ్రీ యశోద హాస్పిటల్ వారి అధ్వర్యంలో సుమారు 150 మందికి బుధవారం చల్లని మజ్జిగను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీ యశోద మేనేజింగ్ డైరెక్టర్ ఆదిముల్క ప్రభాకర్ మాట్లాడుతూ.... అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా తమవంతుగా చల్లని మజ్జిగను పంపిణీ చేయడం జరిగిందన్నారు.వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న తరుణంలో కూలీలు ఎక్కువగా నీరు త్రాగాలని సూచించారు.తమ హాస్పిటల్ లో రూ. 200 లకే ఒక కుటుంబానికి సంవత్సర కాలానికి హెల్త్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, హెల్త్ కార్డు తీసుకున్న కుటుంబ సభ్యులకు సంవత్సరం పాటు ఉచితంగా ఓపి చూడడంతో పాటు హాస్పిటల్ ఖర్చులు, టెస్టులు,మందుల కొనుగోలుపై రాయితీ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.కూలీలు, గ్రామస్తులు, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం గ్రామ సర్పంచ్ దిండిగాల గంగు-రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ఎండ వేడిమిని తట్టుకొని కనీస అవసరం కోసం పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సహృదయంతో ముందుకు వచ్చి చల్లని మజ్జిగను పంపిణీ చేసిన శ్రీ యశోద హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కూలీలు ఉదయం 7 గంటల వరకు పని ప్రదేశానికి చేరుకొని ఉపాధిహామీ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేసి కనీస వేతనం పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ యశోద హాస్పిటల్ సిబ్బంది లక్ష్మణ్, శ్రీనివాస్,ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, నాయకులు మాద రాజేశం, లక్ష్మీనారాయణ, అనుపాల్,లక్ష్మీనర్సయ్య, శ్రీనివాస్,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పెట్రోల్ కొరత లేదని, కొరత ఉందని అసత్య ప్రచారాలు చేసిన వారిపై కఠిన చర్యలు

● జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**ప్రజావాణి మార్చి :25కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు.బంక్?లు మూసివేస్తారనే ప్రచారం అవాస్తవం..బుధవారం ఉదయం నుంచి పెట్రోల్ కొరత ఉందని, బంకులు మూసివేస్తారని జరుగుతున్న ప్రచారంపై ఎస్పీ స్పందించారు. జిల్లాలో అన్ని పెట్రోల్ బంకులలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రజలు అనవసరంగా ఆందోళనకు గురై బంకుల వద్దకు చేరుకోవడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, సాధారణ పంపిణీకి ఇబ్బందులు ఎదురవుతుందన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మి ఫుల్ ట్యాంక్ నింపడానికి, నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దన్నారు. దానివల్ల అత్యవసరంమైన వారికి ఇబ్బందులు కలుగుతాయన్నారు. ప్రజలు అనవసర ప్రచారాన్ని నమ్మి వదంతులను షేర్ చేయవద్దని కోరారు

# రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా చర్యలు

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.బుధవారం నిర్వహించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 128వ మహాజన సభ సమావేశంలో పిఐసి అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.పిఐసి అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా అందించే వివిధ రకాల రుణాలను వినియోగిస్తూ రైతులు ఎలా ఆర్థికంగా మంచి స్థితికి చేరుకోవచ్చు అనే అంశంపై అవగాహన కల్పించడం కీలకమని తెలిపారు.సాగు యాంత్రీకరణ కు రుణాల పంపిణీ పెంచాలని, దీనివల్ల అధిక సంఖ్యలో పంట పండి రైతులకు లాభం చేకూరుతుందని కలెక్టర్ అన్నారు రైతులకు వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం, చేపల పెంపకం వంటి వివిధ వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా ఆదాయం సంపాదించుకోవడంపై సహకార సంఘాలు ప్రోత్సహించాలని అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రైతులకు సంబంధించి వివరాల నమోదులో పొరపాట్లు జరగడం వల్ల రైతులకు నష్టం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ తెలిపారు. సహకార సంఘాలలో రైతుల వివరాలు నమోదు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల వివరాల నమోదులో జరిగిన పొరపాట్లను 15 రోజులలో సవరించాలని లేని పక్షంలో చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులకు మంజూరు చేసిన రుణాల రికవరీ పై వ్యవసాయ సహకార సంఘాలు దృష్టి సారించాలని, రైతులు స్వచ్ఛందంగా రుణాల చెల్లింపులు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు ఉత్పత్తులు తయారు చేసే స్థాయికి చేరుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. రైతులు బలోపేతం కావడం వల్ల మన సహకార సంఘాలు బలోపేతం అవుతాయని, లాభసాటి గా వ్యవసాయం మారుతుందని అన్నారు. అంతకు ముందు కలెక్టర్, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డిసెంబర్, 2025క్వార్టర్ అంతానికి సాధించిన ప్రగతి, వివిధ అంశాలలో బ్యాంక్ పురోగతి పై అధికారులతో సమీక్షించారు. పిఏసిఎస్ ల బలోపేతం, రైతుల సంక్షేమం దిశగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం ఎల్. సుజిత్ కుమార్, టీఎస్ సిఏబి డిజిఎం కె. రవికాంత్ రెడ్డి, జిల్లా సహకార అధికారి జి. గంగాధర్, ఖమ్మం డిసిసిబి సిఇఓ వెంకట ఆదిత్య, భద్రాద్రి కొత్తగూడెం డిసిసిబి సిఇఓ శ్రీనివాస్, పిఏసీఎస్ అధ్యక్షులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధుర తండాలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసిన సర్పంచ్ మోహన్..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 25:**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని మధుర తండా గ్రామంలో బుధవారం రోజున హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని సర్పంచ్ మోహన్ అన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... మారుమూల ప్రాంతమైన జుక్కల్ మండలంలోని మధుర తాండ పంచాయతీలో నిరుపేదలు అధికంగా ఉన్నారని వారి ఆరోగ్యం కోసం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశామని తెలిపారు.. గ్రామంలో ఎవరికైనా ఆరోగ్యంలో ఏమైనా సమస్య ఉంటే హెల్త్ క్యాంపు వచ్చి వారి ఆరోగ్యాన్ని పరిష్కరించుకోవాలని సూచించారు.. అనంతరం వారికి ఉచితంగా మందులు కూడా అందజేస్తామని తెలిపారు.. సర్పంచ్ తో పాటు గ్రామస్తులు, గ్రామ ప్రజలు ఏఎన్ఎం అరుణ, తదితరులు పాల్గొన్నారు..

## బాల సదన్ నుసందర్శించిన జిల్లా కోర్టు కార్యదర్శి...

● బాలికలతో ముఖాముఖిలో పాల్గొన్న మాధవి లత.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 25:**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు , సంస్థ కార్యదర్శి వి. మాధవి లత భువనగిరి పట్టణ బాలసదన్ ను బుధవారం రోజు సందర్శిం చారు. బాల సదన్ లోని బాలికలతో ముఖాముఖి జరిపి వారికి కల్పిస్తున్న వసతులను పరిశీలించి, బాల సదన్ లోని సిబ్బందితో మాట్లాడుతూ బాలికలకు మంచి వసతులతో ఆశ్రమ నిర్వహణ చేయాలని , వారి ఆరోగ్యముపై తగు జాగ్రత్తగా వ్యవహరించాలని , వారి అభిరుచిని బట్టి ఆటలు , పాటలు , చిత్రలేఖనం , వ్యాసరచన , ప్రసంగం అంశాలలో , జీవిత నైపుణ్యాలలో మంచి శిక్షణ కల్పించేలా చర్యలను శాఖ పరంగా పరిమితులను అనుసరించి తీసుకోవాలని బాలసదన్ సిబ్బందికి తగు సూచనలు చేసారు.

# సుబ్లేడు డాక్టర్ వసుంధరకు ఉత్తమ ప్రతిభ అవార్డు..

- ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా అరుదైన గౌరవం.
- గ్రామీణ ఆరోగ్య సేవలకు గుర్తింపు.
- ప్రజల్లో అవగాహన పెంచిన వైద్యురాలు.
- సేవలకు ఘన సత్కారం..
- ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ వసుంధర.



**తిరుమలాయపాలెం,ప్రజావాణి, మార్చి 25:**తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామానికి చెందిన డాక్టర్ వసుంధరకు విశిష్ట గౌరవం లభించింది. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు "ఉత్తమ ప్రతిభ అవార్డు" ప్రదానం చేశారు.ఈ అవార్డును జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ సుబ్బారావు చేతుల మీదుగా అందజేశారు. గ్రామీణ స్థాయిలో క్షయవ్యాధి నిర్మూలన కోసం సమర్థవంతంగా పనిచేస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించడం, రోగుల గుర్తింపు మరియు చికిత్సలో చురుకైన పాత్ర పోషించినందుకు ఈ గౌరవం దక్కింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ, డాక్టర్ వసుంధర గ్రామ ప్రజల ఆరోగ్యానికి అంకితభావంతో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఆమె సేవలు గ్రామీణ ఆరోగ్య రంగానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.అధికారులు కూడా డాక్టర్ వసుంధర సేవలను ప్రశంసిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి వైద్యుల సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సహచర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామస్తులు ఆమెకు అభినందనలు తెలిపారు.గ్రామీణ ఆరోగ్యాభివృద్ధికి కృషి చేసిన వసుంధరకు ఈ అవార్డు మరింత ప్రేరణనిస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.ఈ కార్యక్రమంలో తాళ్ల మల్లయ్య, పల్లి జనార్ధన్, ఖాన్ పార్టీ ఉపేందర్, గోపోజు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ దహన సంస్కారాలకు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక సహాయం.



**ప్రజావాణి// గోదావరిఖని** రామగుండం నియోజకవర్గం 43వ డివిజన్, ఫైవ్ ఇంక్లైన్ ఏరియా కు చెందిన ఆటో డ్రైవర్ బొట్ల రాజ్ కుమార్ ఈరోజు ఉదయం అన్నం తింటున్న సమయంలో అస్వస్థతకు గురై మరణించాడు, జరిగిన సంఘటనను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి కీ తేలియజేయగ వారు వేంటనే స్పందించి దహన సంస్కారాలకు తక్షణ సాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించాల్సిందిగా హరీష్ రెడ్డి కార్యకర్తలకు ఆదేశించారు.వారి ఆదేశానుసారం 5ఇంక్లైన్ ఆటో యూనియన్ అద్యక్షులు,బస్టాండ్ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు కడార్ల శ్రీధర్, పడాల మెహన్, మడక శ్రీనివాస్, ఈగ చంద్రమెగిలి, బొబ్బిలి సతీష్ కుమార్, మహేందర్, కొండ సురేష్ బండి రాము, నూచేట్టి యుగంధర్ ,ఎండి అన్వర్, అరికిళ్ల నాగరాజు మృతుని ఇంటికి వెళ్లి మృతుడు రాజ్ కుమార్ కి నివాళు అర్పించి మృతుడు రాజ్ కుమార్ భార్యకు ఆ మొత్తాన్ని అందించడం జరిగింది.

# అపోహాలు నమ్మకండి,ఇంధన కొరత లేదు.. తహసీల్దార్ లూథర్ విల్సన్

- అపోహాలు నమ్మవద్దని అధికారుల విజ్ఞప్తి.
- మండలంలో ఇంధన కొరత లేదని స్పష్టం.
- కృత్రిమ కొరత సృష్టిస్తే లైసెన్సులు రద్దు.
- గ్యాస్ గోదాములు, బంకులకు కఠిన హెచ్చరికలు.
- స్టాక్ వివరాలు ప్రజలకు వెల్లడించాలని ఆదేశాలు.



**తిరుమలాయపాలెం, ప్రజావాణి:**తిరుమలాయపాలెం మండలంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఇంధనాలపై వస్తున్న కొరత వదంతులను నమ్మవద్దని తహసీల్దార్ లూథర్ విల్సన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలో ఎలాంటి ఇంధన కొరత లేదని స్పష్టం చేస్తూ, ప్రజలు అపోహలకు లోనుకాకుండా అవసరానికి మించిన నిల్వలు చేసుకోవద్దని సూచించారు.గ్యాస్ గోదాములు, పెట్రోల్ బంకుల్లో కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే అలాంటి నిర్వాహకుల లైసెన్సులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. అలాగే గ్యాస్ గోదాం, పెట్రోల్ బంకు నిర్వాహకులు తమ వద్ద ఉన్న ఇంధన నిల్వలను స్టాక్ బోర్డుల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా గృహ అవసరాల కోసం సుమారు 40 వేల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, ఇప్పటికే దాదాపు 25 వేల కనెక్షన్లకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా సమృద్ధిగా ఉందని, కొరతపై వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యమని తహసీల్దార్ లూథర్ విల్సన్ మరోసారి స్పష్టం చేశారు.

## అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి మార్చ్ 25:** అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని తిరుమలాపురం పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్ సూచించారు. మండలం లోని తిరుమలాపురం లోని అంగన్వాడీ కేంద్రం ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారుల హాజరు పట్టిక ప్రకారం ఉన్నారా లేదా అని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వారి తో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. టీచర్, ఆయా లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అంగన్వాడీ కేంద్రాల కోసం ప్రభుత్వం నిధులు పెంచాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు కేంద్రం లో అందించే పౌష్టికాహారం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులు కేంద్రాలలో ఉన్నంత సేపు 'ఇంటి వద్ద ఉన్న వాతావరణం కల్పించాలన్నారు. మెనూ ను బచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

# అండర్ డ్రైనేజీలోకి దిగి డ్రానేజీ పరిస్థితినీ పరిశీలించిన

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్







**జమ్మికుంట మార్చి 25 (ప్రజావాణి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనిలో వర్షకాలంలో వర్షాల కారణంగా డ్రైన్ సమస్య కారణంగా ఇళ్లలో నీరు చేరుతుందని అట్టి సమస్య పరిష్కారం కోసం శ్రీరామ హాస్పిటల్ నుండి అంబేద్కర్ కాలని వెళ్లి అండర్ గ్రౌండ్ డ్రానేజ్ లోపలికి వెళ్ళి డ్రానేజీ యొక్క పరిస్థితినీ పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ఈ యొక్క డ్రైనేజీ రెండువైపుల నుండి వస్తున్నా మురికినీటితోపాటు ప్రజలు వాడి పడేసిన ప్లాస్టిక్ బాటిల్స్,కవర్స్,సంచులు ఎక్కువగా పేరుకుపోవడం వల్ల కొన్నిచోట్ల డ్రైన్ దెబ్బతినడం జరిగిందని రాబోయే వర్షకాలంలో ప్రజలకు ఎలాంటి వరదనీటి సమస్య తలెత్తకుండా చూస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొలుగురి సురేష్, వడ్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రామగుండం అభివృద్ధికి సహకరించాలి: మేయర్ మహంకాళి స్వామి



**ప్రజావాణి// గోదావరిఖని** రామగుండం నగరాన్ని సకల వసతులతో కూడిన సుందర నగరంగా అభివృద్ధి చేయడానికి అందరూ సహకరించాలని మేయర్ మహంకాళి స్వామి కోరారు. బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో బడ్జెట్ ప్రత్యేక సమావేశం, మొదటి సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి రూ. 248.66 కోట్ల ఆదాయం, రూ. 220.57 కోట్ల వ్యయం, రూ. 28.08 కోట్ల మిగులు ఉండేలా బడ్జెట్ రూపొందించగా సభ్యులు ఆమోదించారు. సీఎస్ఆర్ ద్వారా స్ట్రీట్ లైట్లు, సానిటేషన్ వాహనాలు అందించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమావేశంలో ఎనిమిది అంశాలను ఆమోదించగా, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కాలపరిమితిని మరో ఏడాది పొడిగించారు. డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ అరుణశ్రీ, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఆంగన్వాడీ కేంద్రంనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ వారి సహకారం



**చిలుకూరు మార్చి25(ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలో గల అంగన్వాడీ కేంద్రం4 కు ఎస్బిఐ పాన్ ఇండియా సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణా రాష్ట్ర ఎస్బిఐ ఆధ్వర్యంలో పిల్లలకు అవసరమైన అనేక ఉపకరణములు అందజేశారు. ఈసందర్భంగా ఎల్ఈడి టివి ,రైస్ కుక్కర్,వాటర్ ఫిల్టర్,స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, గ్లాసులు కప్పులు పిల్లలకు సంబంధించిన పలకలు, పుస్తకాలు, పెన్సిళ్లు తదితర సామాగ్రి పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల విద్య,పోషణ అభివృద్ధికి ఉపయోగపడే సేవలు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు. అదేవిధంగా తినే ప్లేట్లు,వాటర్ బాటిళ్లు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర హోలిస్టిక్స్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి, ఎస్బిఐ బేతవోలు శాఖ మేనేజర్ లాల్ సింగ్,గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య,ఐసిడిఎస్ విశ్రాంత సిడిపిఓ వెంకటలక్ష్మి, ప్రస్తుత సిడిపిఓ శ్రీ లిఖిత, సూపర్వైజర్ సునీత, నాలుగవ కేంద్రం అంగన్వాడీ టీచర్ సిరికొండ కవిత, ఆయా పుల్లమ్మ, పిల్లలు మరియు తల్లులు చాలా సంతోషంగా కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగింది

# పియం శ్రీ జడ్పీహెచ్ఎస్ చిలుకూరు పాఠశాల నందు ఆర్థిక క్రమశిక్షణ కార్యక్రమం




**చిలుకూరు మార్చి25(ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలోని పియం శ్రీ జడ్పీహెచ్ఎస్ చిలుకూరు పాఠశాల నందు ఆర్థిక క్రమశిక్షణ కార్యక్రమం పై పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చిలుకూరు విభాగం మేనేజర్ యం. శ్రీనివాస్ విరితో పాటు ఆర్థిక అక్షరాస్యత నిపుణులు అశోక్, సతీష్ పాల్గొన్నారు. అనవసరపు ఖర్చు పెట్టకుండా ఉండడమే ఆర్థిక పొదుపుఅ ని, మనము చేసే రూపాయి ఖర్చును రెండు విధాలుగా బేరీజు వేసుకొని ప్రతి సందర్భంలోనూ ఇది అవసరమైన ఖర్చు, అనవసరమైన ఖర్చు అని ఆలోచించి ఖర్చు చేయాలని తెలపడం జరిగింది. మన దగ్గర ఉన్న ఆదాయంలో మొదటగా పొదుపు చేసిన తరువాతనే ఖర్చు చేయాలని, అప్పుడే మన జీవితం ఆర్థిక ఒడిదుడుకులు లేకుండా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్రామిణ బ్యాంక్ మేనేజర్ ని శాలువాతో సత్కరించడం జరిగింది.

# శ్రీ లక్ష్మినరసింహా స్వామి ఆలయ జాతర మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**బెజ్జంకి,మార్చి 25(ప్రజావాణి ):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కేంద్రంలో ఏకశిలా గుట్టపై కొలువుదీరిన బెజ్జంకి లక్ష్మీ నరసింహస్వామి జాతర ఈనెల మార్చి 25 15రోజుల పాటు జరిగే జాతర బ్రహ్మోత్సవాల మహోత్సవ పోస్టర్ నీ హైదరాబాద్ లోని అసెంబ్లీ వద్ద రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షులు, మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా జాతర పోస్టర్ నీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామి వారిని వేడుకొంటూ,జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలనీ దేవస్థాన కమిటికీ సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి,ఆలయ చేర్మెన్ జెల్ల ప్రభాకర్ ఆలయ పూజారి మధుసూదన చారి,రావుల నర్సయ్య, డైరెక్టర్లు ప్రసాద్, గుబిరే చంద్రం, పొట్లపల్లి ప్రభాకర్, నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం ఐదువేల రూపాయలు అందించిన

- మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి





**జమ్మికుంట మార్చి 25 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మోరె చంద్రయ్య ఈ నెల 24న మంగళవారం మధ్యాహ్నం మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి వెంటనే మృతుడి నివాసానికి చేరుకుని భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్ట సమయంలో అండగా నిలుస్తూ రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇలాంటి సమయంలో బాధిత కుటుంబాలకు సహాయం చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ తో పాటు వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల సమ్మయ్య, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం...

- జిల్లా గ్రంథాల సంస్థల చైర్మన్ ఎం.డి అవేస్ చిస్తి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 25:** సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ చేయమని అన్ని వర్గాలకు సుమోచిత న్యాయం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎం.డి అవేస్ ఉర్ రెహమాన్ చిస్తి అన్నారు. బుధవారం రోజు భువనగిరి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఇటీవల జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గానికి ఎన్నికైన వారికి మరియు నూతన కౌన్సిలర్ గా ఎన్నికైన దళిత మైనార్టీ వర్గాల ప్రతినిధులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సముచిత న్యాయం సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో దళిత మైనార్టీ వర్గాలకు చెందిన ప్రతినిధులకు సముచిత స్థానం ఇవ్వడం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి దక్కుతుందని,దేశంలో విద్వేషపూరిత వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని మత తత్వ శక్తులు కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో భారత దేశంలోని ప్రజలంతా కులాలకు మతాలకు అతీతంగా లౌకిక భావనతో పనిచేయాలని అన్నారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఎంపికైన చుక్క స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన ఎండి మజార్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఎండి అబేధాలు ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల కౌన్సిలర్ గా గెలుపొందిన ఎస్సి , మైనారిటీ కౌన్సిల్లోర్ లను సైతం సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బట్టు రాంచంద్రయ్య,బాబు రావు , హరిప్రసాద్ , మజహార్ , ఆబెద్ , చుక్క స్వామి , షఫీక్ అహ్మద్ , బబ్లు , జహంగీర్ , అక్తర్ బుర్హన్ , విగ్నేష్ , బొంత నర్సింహా , ఈరపాక నర్సింహా , కొల్లూరి రాజు , పడిగేలా ప్రదీప్ , షరీఫ్ , ఇబ్రహీం , ముత్తు , రాషెద్ , శంకర్ , యాదగిరి , అశోక్ , అతహార్ , గోపి , ప్రకాష్ , ఇజాజ్ , సమీర్ , అఫ్రోజ్ , ఇంతియాజ్ , అజర్ , పప్పు , ఇస్తియాక్ , యునుస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయం అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** జిల్లా గ్రంథాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, పాఠకులకు, విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం స్థానిక బస్ డిపో రోడ్ లోని జిల్లా గ్రంథాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైబ్రరీ ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు భవనం, చుట్టూ ప్రహరీగోడ, టాయిలెట్ల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్మితమవుతున్న నూతన రెండు అంతస్థుల భవనంతో పాటు విద్యార్థులకు, అభ్యర్థులు,పాఠకులకు కావాల్సిన వసతుల ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనుసంధానంగా ప్రహరీ గోడ, గేట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రంథాలయంలోని రీడింగ్ రూమ్ లలో తిరుగుతూ కావాల్సిన వసతుల అవసరాలను కలెక్టర్ గుర్తించారు. అక్కడ ఉన్న పాఠకులతో, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలి, ఏమైనా అవసరాలు కావాలా వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన లైబ్రరీ అదనపు భవనం, నిర్మాణ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. అభ్యర్థులు, విద్యార్థులకు అనువైన అధునిక వసతులతో చేపట్టిన నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని, పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు. గ్రంథాలయంలో వివిధ రకాలైన పుస్తకాలు అన్ని రంగాల్లో రాణించే విధంగా కృషి చేసేందుకు దోహదపడుతాయని అన్నారు. కొత్త రకం ఛాలెంజ్ తో ప్రాక్టికల్ లర్నింగ్ ద్వారా ఆలోచన శక్తి పెంపొందించి పోటీ పరీక్షలకు ఉపయోగపడుతాయని తెలిపారు. లైబ్రరీ లోని పలు వార్తాపత్రికలు, సాహిత్యంతో విజ్ఞానాన్ని పొందవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా విద్యార్థులు, యువత గ్రంథాలయాల సేవలను ఉపయోగించుకుని తమ భవిష్యత్తును గమ్యాలను చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు, యువత విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా, అదే సమయాన్ని గ్రంథాలయంలో గడపడం ద్వారా కొత్త కొత్త విషయాలు, విజ్ఞానం పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది భాస్కర్ రావు, అఖిల్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# దంతేపల్లిలో బీఆర్ఎస్ సన్నాహక సమావేశం.

- బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ కార్యకర్తల చేరిక..
- మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి....



**రామాయంపేట మండలం మార్చి 25ప్రజావాణి:** రామాయంపేట మండలం దంతేపల్లి గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కీసర స్వామి, చాకలి రాములు, కీర్తి స్వామి, గొల్ల స్వామి, కీసర ఆశయ్యతో పాటు పలువురు కార్యకర్తలు పద్మా దేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పద్మా దేవేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి ఆత్మీయంగా ఆహ్వానించారు. వారికి భవిష్యత్తులో పార్టీ తరఫున పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా,ఎప్పుడు ఫోన్ చేసినా తాను అందుబాటులో ఉంటానని, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని ధైర్యం చెప్పారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలపరచడం ద్వారా విజయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, గ్రామ అధ్యక్షుడు సంతోష్, సిద్దయ్య, నాగేశ్వరరావు,నవీన్, సాయిలు, మాల సాయిలు,మస్కూరి సాయిలు,నక్కుర్తి స్వామి, గొల్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సురేష్, దేవేందర్, పర్వతాపూర్ మాజీ సర్పంచ్ స్వామి, కిషన్ తండా మాజీ సర్పంచ్ సుభాష్, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ తల్లిదండ్రులను సరిగా చూసుకోని కొడుకులకు కౌన్సిలింగ్..



**సిద్దిపేట్, మార్చి 25, ప్రజావాణి:** సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ టి. లక్ష్మీబాబు, తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట త్రీ టౌన్ పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామానికిచెందినపాముకుంటా నర్సయ్య –– ఎల్లవ్వ దంపతులు తమ ముగ్గురు కుమారులు యాదగిరి, కిష్టయ్య,దేవయ్యలకు తమ కష్టార్జిత ఆస్తులను సమానంగాపంచి ఇచ్చినప్పటికీ, సరైన పోషణ పొందడం లేదని మార్చి 18, నాడు సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టాటా లక్ష్మీబాబు, మార్చి 25 నాడు ముగ్గురు కుమారులు మరియు వారి భార్యలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. సమాజంలో వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ ప్రతి కుమారుని ప్రాథమిక బాధ్యత అని, తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారిని వృద్ధాప్యంలో ఆదరించడం, పోషణ ఇవ్వడం, ఆరోగ్య సంరక్షణ చూడడం కుమారుల కర్తవ్యమని వివరించారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం నైతికంగా తప్పే కాకుండా చట్టపరంగాను శిక్ష అర్హులని హెచ్చరించారు. కౌన్సిలింగ్ అనంతరం కుమారులు తమ తల్లిదండ్రులను ఇకపై సక్రమంగా చూసుకుంటామని, ప్రతి నెల ఖర్చులకు సరైన డబ్బులను అందిస్తామని, అలాగే ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు అందరూ కలిసి వైద్యసహాయం అందిస్తామని హామీఇచ్చారు. ఈసందర్భంగా స్టేషన్ ఇన్స్పెక్టర్ టాటా లక్ష్మీబాబు, మాట్లాడుతూ.. సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మి పెరుమాళ్, వృద్ధుల గురించి ప్రత్యేక దృష్టి సారించినందున వృద్ధులైన తల్లిదండ్రులను సరిగా చూసుకోని కొడుకుల గురించి ఫిర్యాదు చేస్తే వారికి కౌన్సిలింగ్, నిర్వహించబడునని,వృద్ధుల పట్ల గౌరవం, సంరక్షణ మన సంస్కృతిలో భాగమని, ప్రతి కుటుంబం దీనిని కచ్చితంగా పాటించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఖమ్మంపల్లి గ్రామానికి స్వయంగా వెళ్లి వృద్ధ దంపతుల పరిస్థితిని పరిశీలిస్తానని తెలిపినారు. ఇన్స్పెక్టర్ జోక్యంతో కుటుంబ వివాదం సఖ్యతగా పరిష్కారమవడంతో వృద్ధ దంపతులు పాముకుంటా నర్సయ్య–ఎల్లవ్వలు పోలీసుల సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# అవగాహనే ఆయుధం... క్షయ వ్యాధి దూరం



**రాయికల్:మార్చి 25 (ప్రజావాణి):** మనిషిని పూర్తిగా బలహీనపరిచే క్షయ వ్యాధి(టీబీ)పై సంపూర్ణ అవగాహన ఉంటేనే వ్యాధిని నివారించవచ్చునని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్ అన్నారు. మంగళవారం రాయికల్ మండలంలోని వడ్డే లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ అభియాన్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు (టీబీ) కేవలం మందులు మాత్రమే కాకుండా పౌష్టికాహారం కూడా తీసుకోవడం ఎంతో అవసరమని అన్నారు. పేదరికం కారణంగా చాలామంది సరైన ఆహారం తీసుకోలేకపోవడం వల్ల వ్యాధి తీవ్రత పెరుగుతోందని పేర్కొన్నారు. క్షయ వ్యాధి (టీబీ) నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిస్తూ,కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్ , హెల్త్ అసిస్టెంట్ భూమయ్య, ఫార్మసిస్టు దీపిక, ల్యాబ్ టెక్నీషియన్ రాజమణి,, స్టాఫ్ నర్స్ సుమలత, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనిషిని మూర్ఖం గా మారుస్తుంది మూఢ నమ్మకం అందుకే మూఢనమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ
- గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ సారథ్యంలో

**జమ్మికుంట మార్చి 25( ప్రజావాణి):** గంగ్రపల్లి గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న సంఘటనలు యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు గ్రామంలో చేతబడి,బాణామతి జరుగుతుందని గ్రామానికి కీడు సోకిందని గ్రామ ప్రజలందరూ ఊరు విడిచి గ్రామ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం గ్రామంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణగ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ సారథ్యంలో గంగ్రపల్లి గ్రామంలో చేతబడి,బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వరుణ గ్రామ సర్పంచ్ తోట కవితా లక్ష్మణ్ మాట్లాడుతూ చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని మూఢనమ్మకం మనిషిని మూర్ఖంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరచడం జరిగింది వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి



చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణ గ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుంది కాబ్బటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. బయటికి వెళ్లినప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించడం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్, వైద్యాధికారి డాక్టర్ వరుణ, డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటరు అడిదెల మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాము, ఏఎన్ఎం మణెమ్మ, దీపిక ఆశా, కారోబార్





పురషోత్తం రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలకు న్యాయం చేయాలి...

- మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి నిరసన.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పురపాలక సంఘం కార్యాలయం వద్ద నిరసన చేపట్టడం జరిగింది. పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం నేతృత్వంలో బుధవారం రోజు బాధిత మహిళలతో కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మహిళలకు అందాల్సిన ఆర్థిక సాయం , రుణ సౌకర్యాలు , ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందకపోవడానికి స్థానిక అధికారుల నిర్లక్ష్యమే



ప్రధాన కారణమని ఆరోపించారు. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. తక్షణమే సమస్యలను పరిష్కరించి , బాధితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు రావాల్సిన అన్ని ప్రయోజనాలను వెంటనే అందజేయాలని , లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా పోరాటం చేపడుతామని బిజెపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు పాదరాజు ఉమా శంకర్ రావు, జిల్లా కార్యదర్శులు మేడి కోటేష్, వైజయంతి, కౌన్సిలర్లు వంగేటి సుచరిత, బండారు స్వర్ణలత, తుమ్మల యాస్మిన్ నగేష్, మాజీ కౌన్సిలర్లు నల్ల మాస సుమా వెంకటేష్, జనగాం కవిత నాయకులు రాళ్ల బండి కృష్ణ చారి, ఉడుత భాస్కర్, నరసింహ, సతీష్, సత్యలక్ష్మి, మల్లికార్జున్, రమేష్, ఉషా కిరణ్, స్వామి, రాజ్ కుమార్, శివ, నర్సింగ్ రావు, విజయ్, రాజు, పృధ్వి, కిట్టు, సంతోష్, భరత్, పవన్, సుధాకర్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యరంగానికి 30% నిధులు కేటాయించాలి..

- విద్యాశాఖకు మంత్రి కేటాయించాలి
- పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి
- విద్యార్థులపై అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్ ఆగ్రహం

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మార్చి25:** విద్యారంగానికి బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య,ఏఐఎస్ ఏఫ్,తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపునిచ్చిన'చలో అసెంబ్లీ'ముట్టడిని అడ్డుకోవడం మరియు విద్యార్థి నేతలను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని ఏఐఎస్ ఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్ తీవ్రంగా ఖండించారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు ప్రతాపం చూపడం ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధమని ఆయన మండిపడ్డారు. హైదరాబాద్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆకాష్ నాయక్ మాట్లాడుతూ,విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శన మని అన్నారు.కేవలం విద్యారంగంపై బడ్జెట్ కేటాయింపులను




నిరసించినందుకే విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని ధ్వజమెత్తారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం,అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ నిరంకుశత్వానికి



సాక్ష్యం.పోలీసుల లాఠీలకు,అరెస్టులకు విద్యార్థి లోకం భయపడదని.విద్యారంగం పట్ల ప్రభుత్వం చూపుతున్న వివక్షను ప్రతిఘటించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు.అదుపులోకి తీసుకున్న విద్యార్థులందరినీ వెంటనే విడుదల చేయాలని,అలాగే విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.?విద్యార్థి శక్తిని అణచివేయడం ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదని,బడ్జెట్ కేటాయింపులపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు తమ పోరాటం ఆగదని ఆకాష్ నాయక్ హెచ్చరించారు.ఈ అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తం గా నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ నుంచి ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్ నాయక్, ప్రకాష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట దేవస్థానం మెయిన్ రోడ్డు పూర్తిగా దెబ్బతిని డ్యామేజీ అయింది పట్టించుకోని అధికారులు

- శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం మొదలవుతున్నాయి

**జమ్మికుంట మార్చి 25 (ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం మొదలవుతున్నాయి దీని ఆనుకొని ఉన్న సిరిసేడు గ్రామానికి నుండి మెయిన్ రోడ్డు నుంచి వచ్చే రోడ్డు పూర్తిగా దెబ్బతిని డ్యామేజ్ కావడంతో వచ్చి పోయే వాహనాలకు ఇబ్బందికరంగా మారినది. ఆయన పాలకులు కానీ అధికారులు కాని నాయకులు కానీ ఇంతవరకు పట్టించుకోవడం లేదు వెయ్యలాది మంది భక్తులతో తరలివస్తారు ఎక్కడి నుంచో వరంగల్ నుండి హైదరాబాద్ నుంచి ఢిల్లీ నుంచి అమెరికా నుండి కూడా వచ్చే ఈ అపరాధి భద్రాది పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఇల్లతకుంట అంత పేరు ఉన్న దేవుని మీద నమ్మకంతో ఎక్కడినుంచి వస్తున్న భక్తులకు ఎలాంటి సదుపాయాలు లేక వాహనాలు నిలబడానికి కూడా స్థలాలు లేక వచ్చి పోయే వాహనాలకు ఇబ్బందికరంగా మారింది సీఎం రేవంత్కు బండి సంజయ్ కౌంటర్: "దక్షిణాది పేరుతో దేశాన్ని






విడగొడతారారోడ్డు డ్రైనేజీ పరిస్థితి చూస్తే రోడ్డు మీదనే డ్రైనేజీ నీరు రావడంతో భక్తులు ఆ మురికి నీళ్లలో తొక్కుకుంటూ రావడం జరుగుతుంది వాహనాలు ఎప్పుడు కింద గుంతలో పడతాయో తెలివియాని పరిస్థితి కానీ రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది ఇప్పటికైనా ఈ పాలకవర్గం కానీ అధికారులు కానీ రాజకీయ నాయకులు గాని పట్టించుకోని ఈ రోడ్డును శ్రీ సీతారామచంద్రస్వామి తలంబ్రలు మొదలవుతున్నాయి. త్వరలో పూర్తి చేయాలని భక్తులు గ్రామస్తులు వాహనదారులు వేడుకుంటున్నారు ఆలయ అధికారులు అక్కడిక్కడే ఎంతో చేసినట్టు హడావుడి చేస్తున్నారు తప్ప ఈ వచ్చిపోయే వాహనదారుల గురించి భక్తుల గురించి లేదని ఇవ్వబోతున్నారు ఇప్పటికైనా స్పందించి త్వరలో రోడ్డు పూర్తి చేయాలని వేడుకుంటున్నారు గ్రామ ప్రజలు

# విద్యార్థులకు అవార్డులు అందజేత

**రాయికల్:మార్చి 25 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు గత నెల 14న ఢిల్లీ వారిచే నిర్వహించిన ఎక్స్ ఫ్లోరా ఒలంపియాడ్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన ఏ.ప్రజ్వల్, ఆర్. శ్రావణ్ విద్యార్థులను బుధవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో రిటైర్డ్ ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ వారికి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు,ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ జూపల్లి మాధవి, ఉపాధ్యాయ బృందం అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.




# డిగ్రీ కళాశాల మైదానంలో జె పి ఎల్-3 క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన

- మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ వైస్ ఛైర్మన్ జావిద్








**జమ్మికుంట మార్చి 25 (ప్రజావాణి):** జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో జమ్మికుంట ప్రీమియం లీగ్ జె పి ఎల్ ను ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్.ని ఘనంగా సన్మానించిన జె పి ఎల్ నిర్వాహకులు క్రీడాకారులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,జట్టు భావనను పెంపొంది స్తాయని తెలుపుతూ ప్రస్తుత యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా ప్రస్తుత పరిస్థితులలో తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని క్రీడల పట్ల శ్రద్ధ చూపించి ఏదో ఒక క్రీడా పై నైపుణ్యత సాధించాలని తమను కన్నా తల్లిదండ్రులపై గౌరవం చూపించాలని తెలుపుతూ ఇలాంటి టోర్నమెంట్లు స్థానిక ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ అన్ని జట్లు క్రీడాస్ఫూర్తితో పోటీ పడాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ స్థానిక కౌన్సిలర్ దిడ్డి కోమల,దిడ్డి రాము మాచెర్ల రాజు, కందాల రాము, శ్రీనివాస్,రాము క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైకింగ్ బార్ అండ్ రెస్టారెంట్పై ఆహార భద్రతా అధికారుల తనిఖీలు





**ప్రజావాణి// గోదావరిఖని** గోదావరిఖనిలోని హైకింగ్ బార్ అండ్ రెస్టారెంట్లో ఆహార భద్రతా అధికారులు తనిఖీలు నిర్వహించారు. వంటగది అపరిశుభ్రంగా ఉండటం, పిండి పదార్థాల్లో బొద్దింకలు ఉండటం గుర్తించి 35 కిలోల గోధుమ పిండి,10 కిలోల మైదా పిండిని పారవేయించారు. గడువు ముగిసిన పెరుగు, తందూరి చికెన్, పచ్చి చికెన్ లివర్ను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు.ఆహార తయారీలో సింథటిక్ ఫుడ్ కలర్స్ ఉపయోగించినట్లు గుర్తించి తొలగించాలని ఆదేశించారు. ఆహార భద్రత చట్టం--2006 ఉల్లంఘనపై రెస్టారెంట్ యజమానులపై అడ్జుడికేషన్ కేసు నమోదు చేయనున్నట్లు ఫుడ్ ఇన్స్పెక్టర్ అరవింద్ రెడ్డి తెలిపారు.

# జిల్లా సర్పంచ్ల పోరం ప్రచార కార్యదర్శిగా చోక్ల తండా సర్పంచ్...

- భూక్యా రాజారామ్ నాయక్.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరం ప్రచార కార్యదర్శిగా నూతనంగా ఎన్నోకోబడిన సర్పంచ్ల పోరంలో తుర్కపల్లి మండలంలోని చోక్ల తండా సర్పంచ్ భూక్య రాజారామ్ నాయక్ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమితు లైనారు. ఈ సందర్భంగా ప్రచార కార్యదర్శి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యకి , సర్పంచ్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సోధని భూమన్న , సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ అనునిత్యం సర్పంచ్ల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్ , తుర్కపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి , రుస్తాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చలో ఐ అండ్ పిఆర్ కమీషనర్ ముట్టడికి వెళుతున్న జర్నలిస్టుల అరెస్ట్ ...



**ప్రజావాణి మార్చి 25 :** కామారెడ్డి జిల్లా ప్రతినిధి కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ ముట్టడికి తెలంగాణ వర్కింగ్ గణేష్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా పిలుపుమేరకు కామారెడ్డి జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ ను ఉదయం హైదరాబాద్ ఐ అండ్ పిఆర్ కమిషనరేట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్తన్న సమయంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అలాగే జిల్లా కార్యదర్శి కర్ణాకర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎస్ కృష్ణ చారి, సభ్యులు కాషా గౌడ్, భాస్కర్ చారి, తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.

# హాస్పిటల్ కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు.

- ఉగాది పండుగ రోజు ఉపవాసం ఉన్న కార్మికుల కుటుంబాలు.
- కార్మికులకు వెంటనే వేతనాలు ఇవ్వాలని సిఐటియు డిమాండ్.



**మంథని. మన ప్రజావాణి.** మంథనిలో నీ ప్రభుత్వ హా స్పటల్ మరియు మాతాశిష్ కేంద్రంలో పనిచేస్తున్న సెక్యూరిటీ శానిటరీ సిబ్బందికి రావలసిన రెండు నెలల వేతనాలు ఇవ్వాలని ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో హాస్పిటల్స్ సూపరిండెంట్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుబూడిద గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆస్పిటల్ కార్మికులకు రెండు నెలల వేతనాలు విడుదల చేసిందని కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు ఉగాది పండుగ రోజు కార్మికుల ఉపవాసం ఉన్నారని కార్మికులు నిరంత కష్టపడి చేస్తే వేతనం 7000 మాత్రమేనని 7వేల వేతనం కార్మికులకు ఎలా సరిపోతుందని అన్నారు కార్మికులకు పిఎఫ్ సక్రమంగా అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేష్ చందు రామ స్వరూప రమ్య పాల్గొన్నారు

# అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





**చెన్నారావుపేట మార్చి 25 (ప్రజావాణి) :**మండలం లోని ఉప్పరపల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీఎంఎస్ కమిటీ చైర్మన్ చిలపాక మొగిలి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అంగన్‌వాడీ టీచర్ పి.విజయలక్ష్మి మాట్లాడుతూ.. గ్రామంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్న పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తోందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ముఖ్యంగా చిన్న పిల్లల మేధో వికాసం అక్షరాభ్యాసం అంగన్‌వాడీ కేంద్రాల నుంచే ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మూడు సంవత్సరాల లోపు పిల్లలను తప్పనిసరిగా కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పి. రజిత, ఏఎన్ఎం రమ, ఆయాలు ఆరెల్లి నీల, రాయరాకుల కట్టమ్మ, మంద శారద, తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కొమరబండ గ్రామంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణం ఘనంగా చేశారు.

- ఎమ్మెల్యే కాలే యాదయ్య
- జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి





**షాబాద్,మార్చి 25(ప్రజావాణి):**షాబాద్ మండలం కొమరబండ గ్రామం లోని శ్రీ శ్రీ బుగ్గ రామ లింగేశ్వర స్వామి ఆలయం లో ఉగాది పండుగను పురస్కరించుకొని శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ జాతరను ఘనంగా, కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య,రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆ పరమశివుడి అనుగ్రహంతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, సర్పంచ్ లు గుండాల అశోక్, కుమ్మరి చెన్నయ్య,యాది రెడ్డి ఆలయ కమిటి షాబాద్ వెంకటయ్య, గుర్రాల విష్ణు వర్ధన్ రెడ్డి, సంజీవ రెడ్డి, దండు రాహుల్, బండ మహేందర్ గౌడ్,యాదయ్య ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ ఓ లకు ఎస్ఐఆర్ పై శిక్షణ

- బీఎల్ వో అత్యంత బాధ్యతాయుతంగా పని చేయాలి.
- ప్రతి ఓటరు మ్యాపింగ్ పకడ్బందీగా జరగాలి: తహసీల్దార్ అబిద్ అలీ.





**చెన్నారావుపేట మార్చి 25 (ప్రజావాణి) :**ఓటర్ల జాబితా సవరణలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బిఎల్వో) అత్యంత బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రతి ఓటరును పకడ్బందీగా మ్యాపింగ్ చేయాలని చెన్నారావుపేట మండల తహసీల్దార్ మహ్మద్ అబిద్ అలీ ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో బి.ఎల్.ఓ లకు నిర్వహించిన ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా క్షేత్రస్థాయిలో పక్కాగా వెరిఫికేషన్ నిర్వహించాలని సూచించారు. బి.ఎల్.ఓ లు నిబద్ధతతో పనిచేస్తేనే స్వచ్ఛమైన ఓటర్ల జాబితా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. సాంకేతికతతో పారదర్శకత మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు శిక్షణలో పాల్గొని ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సమగ్రంగా వివరించారు. కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు మరియు తప్పుల సవరణపై స్పష్టమైన అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా ఈ ప్రక్రియ మరింత సులభతరమైందని, అయితే క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రషీద్, మండలంలోని గ్రామ పాలనాధికారులు బూత్ స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పోచంపల్లిని చేనేత-టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం...

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 25:**యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి చేనేతకు దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్న నేపథ్యంలో , ఈ ప్రాంతాన్ని చేనేత వస్త్ర వ్యాపారం , టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయడానికి అనేక అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం రోజు పోచంపల్లి మండల కేంద్రంలో టూరిజం పార్క్ , చేనేత వృత్తిదారుల ఇండ్లను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్ టీం తో కలిసి పరిశీలించారు. పోచంపల్లి చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను హెచ్ఎండిఏ అధికారులతో సమీక్షించి అక్కడ జరిగే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని , టూరిజం పరంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. తదుపరి పోచంపల్లి చేనేత సహకార సంఘం సందర్శించి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం , వారి స్థితిగతులు , సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో కలిసి ప్రాంతంలోని ప్రస్తుత పరిస్థితులను సమీక్షిస్తూ , అభివృద్ధి కార్యక్రమాలపై కీలక సూచనలు చేశారు. టూరిజం , చేనేత



రంగాల అభివృద్ధి ఒకదానికొకటి అను సంధానమై ఉండేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. మార్కెటింగ్ సదుపాయాలను విస్తరించాలని సూచించారు. పోచంపల్లిని టూరిజం , చేనేత కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ ఏ.డి ఎ.శ్రీనివాస రావు , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , తాసిల్దారు శ్రీనివాస్ రెడ్డి , ఎంపీడీవో భాస్కర్ , జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# విజ్ డమ్ హై స్కూల్ లో ప్రయోగాత్మకంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**రాయికల్:మార్చి 25(ప్రజావాణి) :**స్థానిక విజ్ డమ్ హై స్కూల్ లో బుధవారం రోజు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాం ను ప్రయోగాత్మకంగా, ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణితం, సైన్స్, సోషల్, ఇంగ్లిష్,సబ్జెక్ట్ లకు సంబంధించిన వివిధ రకాల ప్రయోగాలు మరియు కళాకృతులు తయారు చేసి ప్రదర్శించారు. 2025-26 విద్యా సంవత్సరం లో వారు నేర్చుకున్న విషయ పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. కార్యక్రమానికి వందల సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలను చూసి అబ్బుర పోయారు. విద్యార్థులు బ్లడ్ గ్రూపింగ్ పరీక్ష అందరిని ఆకట్టుకుంది. తల్లిదండ్రులు వారి పిల్లలలో దాగిఉన్న సృజనత్మకతను చూసి ఆనందించారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ పిల్లలకు కేవలం పుస్తకాలలో ఉన్న చదువే కాకుండా , వారు సంవత్సర కాలంలో నేర్చుకున్న పరిజ్ఞానాన్ని, ప్రయోగాత్మకంగా, అర్ధవంతంగా ప్రదర్శించడం లోనే వారి యొక్క విషయ నైపుణ్యత స్పష్టమవుతుందని సంతోషం వ్యక్తం చేసారు. పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు కేవలం పాఠాలు బోధించడం, మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, రాయికల్ మండల చరిత్ర లో మొట్టమొదటి



సారిగా లీడ్ పినాకిల్ ప్లస్ ద్వారా ప్రతి క్లాసులో టీవీ ప్రతి టీచర్ కు ట్యాబ్ ద్వారా డిజిటల్ విద్యాబోధన అందిస్తూ రాష్ట్రస్థాయి లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థ అని,మారుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పడే విధంగా తయారు చేస్తున్నామని, చిన్నతనం నుండే డిజిటల్ సాంకేతికత ను బోధిస్తూ వారి ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేస్తున్నామన్నారు.



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీనియర్ అకాడమిక్ అడ్వైజర్లు సుష్మేంద్ర, , ఐశ్వర్య, లీడ్ ఐఐటి ఫౌండేషన్ సౌత్ అకాడమిక్ ఎక్సలెన్స్ మేనేజర్ రిజ్వాన్ మాట్లాడుతూ లీడ్ పినాకిల్, మరియు ఐఐటీ యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పోలీసుల తీరుపై జల్లి గ్రామస్థుల ఆగ్రహం

- అక్రమ కేసులు పెట్టారని స్టేషన్ ముందు ధర్నా.
- కొంతమంది రాజకీయ నాయకుల వత్తిళ్ళకు తలొగ్గి కావాలని అక్రమ కేసులు చేశారని పోలీస్ స్టేషన్ ముందు జల్లి గ్రామస్తుల ఆందోళన.

**చెన్నారావుపేట మార్చి 25 (ప్రజావాణి):**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామస్థులు పోలీసుల తీరును నిరసిస్తూ బుధవారం పోలీస్ స్టేషన్ ఎదుట భారీ ధర్నాకు దిగారు. కొంతమంది రాజకీయ నాయకుల వత్తిళ్ళకు తలొగ్గి కావాలనే అక్రమంగా తమపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు సాక్ష్యాలు సృష్టించి అక్రమంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారని ఆరోపిస్తూ ఏసీపీ రవీందర్ వాహనాన్ని అడ్డుకున్నారు. అసలేం జరిగిందంటే?..గ్రామానికి చెందిన మంచాల నరేష్ అనే వ్యక్తి ఫిబ్రవరి 25న అదే గ్రామానికి చెందిన దొంతరబోయిన కొమ్మాలు మరియు అతని కుమారులు రాజేందర్ నరేష్ సురేష్‌లపై ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు కోసం పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. దర్యాప్తు సమయంలో పోలీసులు వ్యవహరించిన




తీరుపై బాధితులు మరియు గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గొడవ జరిగిన ప్రదేశం ఒకటైతే పోలీసులు సాక్ష్యాలను వేరే చోట సేకరించారని ఆరోపించారు. అసలు సంబంధం లేని వేరే ఊరి వ్యక్తులను తీసుకువచ్చి వారి చేతికి కర్రలు ఇచ్చి సాక్ష్యాల కోసం ఫోటోలు తీశారని బాధితులు మండిపడ్డారు. కేసును తప్పుదోవ పట్టించి తమను అక్రమంగా ఇరికించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఇది కావాలని చేస్తున్న కుట్రని గ్రామస్థులు పేర్కొన్నారు. అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు స్టేషన్ ముందు బైఠాయించడంతో





అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# ఎస్సి సర్పంచ్‌పై కుల వివక్షకు తీవ్ర హెచ్చరిక

- ఉపసర్పంచ్ అధికార దుర్వినియోగంపై ఆరోపణలు.
- దళిత సంఘాల నాయకుల ఆగ్రహం.

**ముస్తాబాద్/ప్రజావాణి :**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో దళిత సంఘాల నాయకులు బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సి సర్పంచ్‌పై ఎలాంటి కుల వివక్ష చూపినా సహించబోమని గట్టిగా హెచ్చరించారు. పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ రాజ్యాంగబద్ధమైన ఎస్సి రిజర్వేషన్ కింద గ్రామ ప్రజల మద్దతుతో గెలిచారని వారు స్పష్టం చేశారు. అయితే ఉపసర్పంచ్ కోల కృష్ణ కొంతమంది వార్డ్ సభ్యులతో కలిసి సర్పంచ్‌పై ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అంశంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. బుధవారం విచారణ కోసం ఎంపీవో



సమయం ఇచ్చినప్పటికీ, ఫిర్యాదు చేసిన వారు విచారణకు హాజరుకాకపోవడం అనుమానాస్పదమని అన్నారు. మధ్యాహ్నం వరకు ఎదురు చూసినా ఎవరూ రాకపోవడంతో గ్రామస్తులను స్వయంగా అడిగి నిజానిజాలు తెలుసుకున్నామని తెలిపారు. ఉపసర్పంచ్ తాను సర్పంచ్‌లా వ్యవహరిస్తూ కమిషన్ల కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపించారు. ఈ విషయంపై సర్పంచ్ యాదమ్మ ప్రశ్నించడంతో, “ఒక మాదిగ సర్పంచ్ నన్ను మందలిస్తుందా” అంటూ కుల వివక్షతో ఆమెపై కక్ష పెంచుకున్నాడని ఆరోపించారు. అలాగే, సర్పంచ్ భర్త శ్రీనివాస్‌పై అపప్రథ కలిగించేలా ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ, కొంతమంది వార్డ్ సభ్యులను కూడగట్టి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఎస్సిలపై కుల వివక్షతో పరువు తీసే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమని దళిత నాయకులు హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి కోసం పాలక వర్గం పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మెట రాజు, బీఎస్పీ నాయకులు రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు సడిమెల ఎల్లయ్య, దేవరాజు, రాజమల్లయ్య, శేఖర్, హరిబాబు, దనరాజ్, నరేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమం చేపడతాం

**దుబ్బపల్లి. మన ప్రజావాణి.** మంథని మండలం దుబ్బపల్లి గ్రామ సర్పంచ్ ఎరవెల్లి కృష్ణవేణి నరేష్ రావు మహిళలు అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం ఏర్పాటు కృషి చేస్తానని అన్నారు దుబ్బ పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ కు వాటర్ కనెక్షన్ పర్యవేక్షించారు అక్కడున్న మహిళలతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడుతూ మహిళలకు ఏ రంగంలో అసెక్తి ఉందో దానికి ఏర్పాట్లుగా శిక్షణ కార్యక్రమం మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామంలో ఏర్పాటు చేస్తామని ఆమె అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అర్హులైన మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి సాధించేలా చేస్తానని తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి గ్రామంలో నైపుణ్యం శిక్షణ కేంద్రం ఏర్పడేలా చేస్తానని సర్పంచ్ కృష్ణవేణి తెలిపారు





# ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలి

- యుద్ధం కారణంతో గ్యాస్, పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు అమ్మకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి.
- అఖిలపక్ష పార్టీలు,ప్రజాసంఘాల డిమాండ్.



**ప్రజావాణి ప్రతినిధిపినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 26:**మణుగూరు లోని బుధవారం స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలని, యుద్ధం కారణంతో గ్యాస్, పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు అమ్మకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో మణుగూరు లోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ నిక్షేపాలపై ఆధిపత్యం కోసం అమెరికా ప్రపంచ దేశాలపై దాడులు, యుద్ధాలు చేస్తూ ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తూ, ఆయా దేశాల సార్వభౌమాధికారాన్ని ధిక్కరిస్తూ, అంతర్జాతీయ న్యాయసూత్రాలను ఉల్లంఘించి, ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తుందన్నారు. జీవ రసాయనాలు ఉన్నాయనే పేరుతో ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ను ఉరి తీయించిందన్నారు. అదేవిధంగా వెనుజులా అధ్యక్షుడిని భార్యా సమేతంగా బంధించి అమెరికాలోజైల్లో పెట్టిందన్నారు. ఇప్పుడు ఏకపక్షంగా అమెరికా, ఇజ్రాయిల్ ఇరాన్ పై యుద్ధం చేస్తూ ఆ దేశ అధ్యక్షుడిని, అతని కుటుంబాన్ని చంపి, ఆ దేశ పసిపిల్లలను చంపి యుద్ధాన్ని కొనసాగిస్తూ తీవ్ర నష్టం చేస్తుందన్నారు. ఈ యుద్ధం వలన ఆ దేశాల ప్రజలే కాకుండా, ప్రపంచ దేశాల ప్రజలు కూడా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి, నిత్యవసర సరుకుల ధరలు పెరిగి మన దేశ ప్రజలు కూడా ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. కావున యుద్ధల నువ్యతిరేకించవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ 29. 3. 2026 న ప్రెస్ మీట్ నిర్వహించాలని, 4. 4.2026న ర్యాలీ నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని అన్నారు.యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆర్. మధుసూదన్ రెడ్డి (సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపందా), పి. నవీన్, జీవి (కాంగ్రెస్),ఏ.చంద్రారెడ్డి( సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ), పున్నం. బిక్షపతి (బిజెపి), గడ్డం.వెంకటేశ్వర్లు (సిపిఐ)పూర్ణచందర్రావు (టిడిపి),మోహన్ రావు,(ఎం సి పి ఐ), ఎస్.డి నాజర్ పాషా (ఐ ఎఫ్ టి యు), మల్లెల. రామయ్య (టి యు సి ఐ), ఆదిలక్ష్మి. (పి ఓ డబ్ల్యు), జగ్గన్న (రైతు కూలీ సంఘం), ఎండీ. రఫీ (ముస్లిం మిల్లత్ కమిటీ), మహిళా సంఘం నాయకులు ప్రమీల, లక్ష్మీ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్,డీజిల్ సరఫరాపై వదంతులు ప్రచారం చేస్తే కఠిన చర్యలు.

- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపిఎస్



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మార్చి25:**జిల్లాలో ఇంధన(పెట్రోల్,డీజిల్)కొరత ఉందంటూ సాగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని,ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐ పి ఎస్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుని బారులు తీరవద్దని ఆమె సూచించారు. ఇలాంటి చర్యల వల్ల అనవసరమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తడమే కాకుండా,శాంతి భద్రతల కు విఘాతం కలిగే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు.పెట్రోల్ లేదా డీజిల్ కొరత ఉందంటూ ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తే, వారిని గుర్తించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు .ప్రజలు తమకు అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా ఇంధనాన్ని నిల్వ చేయకూడదని కోరారు. ఎవరైనా అక్రమంగా నిల్వలు చేపడితే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.జిల్లా యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని ,ప్రజలందరూ సంయమనం పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ తెలిపినారు.

# జిల్లాలో ఇంధన కొరత లేదు: తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు..

- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవు..
- సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్, ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపిఎస్..



**సిద్దిపేట్, మార్చి 25, ప్రజావాణి:**సిద్దిపేట్ జిల్లాలో పెట్రోల్ డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, స్పష్టం చేశారు. జిల్లాలోని పెట్రోల్ బంకుల్లో సరఫరాప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రజలు అనవసర ఆందోళనకు గురై ఒకేసారి బంకులకు చేరుకోవడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులతో పాటు సాధారణ పంపిణీకి అంతరాయం కలుగుతుందని సిపి తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మి వాహనదారులు తమ వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపుకోవడానికి లేదా అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వచేసుకోవడానికి ప్రయత్నించవద్దని సిపి సూచించారు. ఇలా చేయడం వల్లఇతరులకు అనవసరమైన అసౌకర్యం కలుగుతుందని, సాధారణ అవసరాల మేరకే ఇంధనాన్నివినియోగించుకోవాలని కోరారు. నిర్ధారించని సమాచారాన్ని ఇతరులకు షేర్ చేయడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించవద్దని సూచించడం జరిగింది.

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందని తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే, వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టేజ్ నిర్మాణ కార్యక్రమం ఘనంగా విజయవంతం.



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 25:**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం లోని పెద్ద ఏడ్గీ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టేజ్ నిర్మాణ కార్యక్రమం ఘనంగా విజయ వంతంగా నిర్వహించబడింది.. ఈ సందర్భంగా సర్పంచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.ఈ కార్యక్ర మానికి దాతగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మీరాబాయి ముందుండి కీలక పాత్ర పోషించి, స్టేజ్ నిర్మాణానికి విలువైన సహకారం అందించారని గ్రామ అభివృద్ధిపై వారి అంకితభావం నిజంగా అభినందనీయం అని అన్నారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆస్పత్వర్ అనిల్ కుమార్ పాల్గొని తమ మద్దతు ఉంటుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి వారి కృషి కూడా ప్రశంసనీయం అని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.ఎంఈఓ తిరుపత్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య ,ఐక్యథ యూత్ ప్రెసిడెంట్ రవి గ్రామ యువకులు, ఆస్పత్వర్ పండారి, రమేష్ మరియు ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశారు..

# పాలకుల వివక్ష కు వ్యతిరేకంగా...

- కదంతొక్కిన కలం కార్మికులు
- ఐఅండ్ పీఆర్ కమీషనరేట్ ముట్టడి
- జర్నలిస్టుల ర్యాలీ, ధర్నాతో దద్దరిల్లిన సమాచార భవన్
- విజయవంతంగా ఛలో హైదరాబాద్
- వివక్ష విడనాడకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళన
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య





**ప్రజావాణి మార్చ్ :25 కామారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్,మార్చి 25:** జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతం ఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు.పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు బండి విజయకుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపూరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్,కృష్ణమాచారి, ఎర్రమిల్లి రామారావు, రాష్ట్ర నాయకులు కే. పాండురంగారావు, పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫీ, పద్మనాభరావు, ఉమామహేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి,కో-కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్,సంతోష్, బ్రహ్మం, మహిళా నాయకులు సాజిదా, మంజులారెడ్డి, శివపార్వతి, సుస్మిత, తీగవరపు శాంతి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లా నుండి అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, జిల్లా కార్యదర్శి కరుణాకర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎస్.కృష్ణ చారి, సభ్యులు కాషా గౌడ్, భాస్కర్ చారి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

# ఎన్నికల హామీల అమలు అభినందనీయం

- పూసల సంఘం గ్రామ అధ్యక్షుడు ముదురుకొల్ల చిన్న సాంబయ్య.



**చెన్నారావుపేట మార్చి 25 (ప్రజావాణి) :**చెన్నారావుపేట గ్రామంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్యను పాలక మండలి సభ్యులను పూసల సంఘం గ్రామ అధ్యక్షుడు ముదురుకొల్ల చిన్న సాంబయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రధాన సమస్యలుగా ఉన్న కోతులు వీధి కుక్కల బెడదను నివారించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.వీధి కుక్కలు కోతుల నివారణతో పాఠశాల విద్యార్థులు వృద్ధులు మహిళలు వికలాంగులు భయం లేకుండా తిరుగుతున్నారని ఇది శుభపరిణామమని కొనియాడారు. కేవలం అభివృద్ధి పనులే కాకుండా గ్రామంలో జరిగే శుభ అశుభ కార్యకలాపాలకు సర్పంచ్ స్వయంగా హాజరవుతూ ప్రజలకు అండగా ఉంటున్నారని తెలిపారు.మరిన్ని అభివృద్ధి పనులకు రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరకుండా సైడ్ కాల్వలను వెంటనే శుభ్రం చేయించాలనీ వీధి లైట్ల మరమ్మతులు చెత్త నివారణపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలనీ గ్రామంలో గ్రంథాలయం లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# గజానన్ గంగాధర్ బిడ్కర్‌కు కీలక పదవి -- తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్‌గా నియమాకం..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 25:**తెలంగాణ రాష్ట్రంలో మీడియా రంగానికి ఒక ముఖ్యమైన పరిణామంగా, గజానన్ గంగాధర్ రావు బిడ్కర్‌ను పురోగామి పత్రాకర్, సంఘం (భారత్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారు. ఈ నియామకం పాత్రికేయ వర్గాలలో చర్చనీయాంశంగా మారింది. రామాంతాపూర్‌లో నివసిస్తున్న గజానన్ గంగాధర్ రావు బిడ్కర్ గత కొంతకాలంగా జర్నలిజం రంగంలో విశేష సేవలు అందిస్తూ, సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే కృషి చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో తెలంగాణలో పాత్రికేయుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం, మరియు మీడియా స్వేచ్ఛకు మరింత బలం చేకూరుతుందని సంఘ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల దేశవ్యాప్తంగా మీడియా రంగం పలు సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఇటువంటి నాయకత్వ మార్పులు జర్నలిస్టుల మధ్య ఐక్యతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా సంఘంలోని పలువురు సభ్యులు గజానన్ గంగాధర్ రావు బిడ్కర్ గారికి అభినందనలు తెలియజేస్తూ, ఆయన పదవీకాలంలో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# గీతా కార్మిక సొసైటీ సీనియర్ సభ్యులు బాలరాజ్ గౌడ్ ని దూషించిన పొన్నం రవి గౌడ్ క్షమాపణ చెప్పాలి

- సొసైటీ సభ్యులు డిమాండ్....





**మేడిపల్లి మార్చి 25 (మన ప్రజావాణి)**బోడుప్పల్ గీత కార్మిక సొసైటీ సీనియర్ సభ్యులు ఎల్లగోని బాలరాజ్ గౌడ్ను వ్యక్తిగత దూషణలు చేసిన పొన్నం రవిగౌడ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని సొసైటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు.బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్టీరింగ్ కమిటి సభ్యులు ఎల్లగోని బాలరాజ్ గౌడ్,కొత్త చక్రపాణి గౌడ్,బందారం నాగేశ్ గౌడ్, కూరెల్లి అశోక్ గౌడ్, బందారం శ్రీధర్ గౌడ్ లు పొన్నం రవిగౌడ్,సొసైటీ అధ్యక్షుడు వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఎల్లగోని బాలరాజ్ గౌడ్ పై పొన్నం రవిగౌడ వ్యాఖ్యలను వెనక్కుతీసుకుని క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సీనియర్ సభ్యులైన బాలరాజ్ గౌడ్ ని దూషించడం తమకు ఎంతో భాద కల్గించిందని, స్వార్థపూరిత మైన ఆలోచనలతో పెద్దలకు మర్యాదఇవ్వకుండా నోరు జారడం సమంజసం కాదన్నారు. బోడుప్పల్ కల్లు గీత కార్మిక సొసైటికి చెందిన ఆస్తులను కబ్జాచేసుకునేందుకు పొన్నం రవిగౌడ్ కుట్రలు పన్నుతున్నారని వారు ఆరోపించారు.సొసైటీకి చెందిన ఇందిరానగర్ లోని భవనంతో పాటు,రెండు షెటర్లను వెంటనే ఖాళీ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఇందిరానగర్ సొసైటీకి చెందిన భవనంలో ఉంటున్న పొన్నం రమేశ్ గౌడ్ వెంటనే భవనాన్ని ఖాళీ చేసి సొసైటికి అప్పగించాలన్నారు. సుమారు 180 మంది సొసైటీ సభ్యులకు చెందిన భవనాన్ని ఖాళీ చేయాలని చెప్పేందుకే పొన్నం రమేశ్ వద్దకు వెళ్లామని,తాము అక్కడికి గొడవ చేయడానికి వెళ్లలేదన్నారు.సొసైటి భవనాన్ని ఖాళీ చేయాలని పలుమార్లు కోరినా పొన్నం రమేశ్ వినిపించుకోకుండా అక్రమంగా భవనంలో ఉంటున్నారన్నారు.అంతే కాకుండా 180 మందికి చెందిన గీత కార్మిక సొసైటి భవనాన్ని సొసైటీ పేరుమీద కాకుండా పొన్నం రవిగౌడ్ అక్రమంగా తన పేరుతో మున్సిపల్ రికార్డుల్లో నమోదు చేసుకున్నారని, దీన్నిబట్టి పొన్నం రవిగౌడ్ కావాలనే భవనాన్ని కబ్జా చేసుకునే కుట్రలు చేస్తున్నట్లు సొసైటి సభ్యులందరికి అనుమానం ఉందన్నారు.సొసైటీ నిర్వహించే సమావేశాలకు రాకుండా పొన్నం రమేశ్ గౌడ్,పొన్నం రవి గౌడ్ లు ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు. సొసైటీకి చెందిన ఆస్తులను వెంటనే సొసైటీకి అప్పగించాలని సభ్యులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సొసైటీ దేనికైనా సిద్ధంగా ఉందని సభ్యులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# నాటు బాంబు పేలి గేదెకు గాయాలు



**ప్రజావాణి మార్చి :25** కామారెడ్డి జిల్లా ప్రతినిధి పందుల కోసం పెట్టిన బాంబు..బాధితుని కథనం ప్రకారం.. అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాస్ తన గేదెను తీసుకుని జాతీయ రహదారి పక్కన దేవివిహార్ వైపు మేతకు తీసుకెళ్లాడు. అక్కడ ఓ చెట్టుకు గేదెను కట్టేయగా అక్కడే పందుల కోసం తవుడులో కలిపి పెట్టిన పూసల నాటు బాంబును గేదె తినడంతో వెంటనే అది పేలింది.దీంతో గేదె దవడ పూర్తిగా చీలిపోయింది.ఈ ఘటనలో గేదె దవడ భాగాలు విడిపోయాయి.పోలీసులకు ఫిర్యాదు చేయడంతో..వెంటనే బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మిగిలి ఉన్న పూసల బాంబులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గేదెకు పశువైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే పూసల బాంబులు ఎవరు తెచ్చారు. ఎందుకు అక్కడ పడేశారనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. అయితే నాటు బాంబులు పందుల కోసమే తెచ్చారా. లేక బండరాళ్లను పేల్చేందుకు తెచ్చారా అనేది తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అడూర్ నియోజకవర్గంలో విస్తృత ప్రచారం లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట...





**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 25:** కేరళ రాష్ట్రంలోని అడూర్ నియోజకవర్గానికి ఏఐసీసీ ఎన్నికల పరిశీలకులుగా వెళ్లిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నియోజకవర్గ ముఖ్య నాయకులతో వరుస సమావేశాలు మరియు విస్తృత ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.. అందులో భాగంగా బుధవారం అడూర్ నియోజకవర్గంలోని ఎరత్, అడూర్ మరియు కడంపనాడ్ మండలాల్లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశాల్లో పాల్గొని ప్రసంగించారు.. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ....అడూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని సూచించారు..కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చెప్పారు..ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు..

## మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించాలి





**ప్రజావాణి // గోదావరిఖని రామగుండం, మార్చి 25:** ఏప్రిల్ నెలలో జరిగే బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మేయర్ మహంకాళి స్వామి, కమిషనర్ అరుణశ్రీలకు వినతిపత్రం అందజేశారు. మహనీయుల విగ్రహాలను శుభ్రపరచి, కలరింగ్ చేసి పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు స్టేజీలు, లైటింగ్ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కొంకటి లక్ష్మణ్, బొంకూరి మధు, కవ్వంపల్లి సతీష్, మైస రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడుదాం

- జిల్లా కన్వీనర్ కొలుగూరి విజయ్ కుమార్





**మందమర్రి, (మన ప్రజావాణి) మార్చి 25:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాడిన ఉద్యమకారులకు స్వాతంత్ర్య సమరయోధులతో సమాన హక్కులు కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ కోలుగూరి విజయ్ కుమార్ అన్నారు. మందమర్రి సింగరేణి హై స్కూల్ మైదానంలో బుధవారం రోజు ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి, ప్రభుత్వ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి. ఉపాధి కోసం పది లక్షల రూపాయలు అందించాలి. ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేముగంటి రవీందర్,పల్లె నరసింహులు, పోలు కుమారు, ఏండి ఖలీం, మడిపల్లి వెంకటేశం గౌడ్, నామని ముత్తయ్య, బత్తుల సరిత,కొండిల్ల శ్రీనివాసు, ఎండి పాషా, కే .సారంగం, కలిగిరి కనకరాజులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలుగా అండగా ఉంటా! సహాయ సహకారాలు అందిస్తా...

- జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే....



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 25:** జుక్కల్ మండలంలోని కేంరాజ్ కల్లాలి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ల బాబు వెన్నుపూస శస్త్ర చికిత్స చేయించుకుని విజయవంతంగా కోలుకునిఇంటికి చేరుకోవడం ఆనందకరం. ఈ విషయం తెలుసుకున్న జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే వారి నివాసానికి వెళ్లి స్వయంగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పిట్ల బాబు కు ధైర్యం చెప్పి, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాయకుడిగా, సహచరుడిగా ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన రాజిరెడ్డి....

- నూతన గృహ ప్రవేశానికి కేటీఆర్ కు చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు, బి కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణా రెడ్డి (రాజిరెడ్డి)....



**మార్చి 25చేగుంట మండలం ప్రజావాణి ఛ:** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారితో వెళ్లి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి చేగుంట మండలంలోని బి.కొండాపూర్ గ్రామంలో ఏప్రిల్ 5వ తేదీన జరిగే గృహప్రవేశానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేసిన చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి (రాజిరెడ్డి).వారితో పాటు నర్సాపూర్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, చేగుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, చేగుంట మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి,డిష్ రాజు,మహేష్,సంపత్, మహమ్మద్ ఆలీ,సుసురేష్దితరులు ఉన్నారు.

# విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

- విద్యార్థులకు రావాల్సిన బకాయిలు రూ. 850 కోట్లకు పైగా.
- విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపణ.
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కంచర్ల రవి గౌడ్ ఫైర్.



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :** విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.850 కోట్లకు పైగా ఉన్నప్పటికీ విడుదల చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులు కొనసాగించలేని పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా ఎత్తివేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు కనిపిస్తోందని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సేవలను గుర్తుచేస్తూ, కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి వారి భవిష్యత్తును కాపాడిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. అలాగే టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. విద్యార్థుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో రానున్న రోజుల్లో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలను ప్రజల్లోకి వెళ్లనీయకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. తెలంగాణలో మద్యం శాఖకు మంత్రి ఉన్నప్పటికీ విద్యాశాఖకు మంత్రి లేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. వెంటనే బకాయిలు విడుదల చేయకపోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:ఎస్.కె అఫ్ రోజ్, సాయి తేజ, ఎండి అజ్జు, చరణ్, వినయ్, నిఖిల్, శశాంక్, అఖిల్, అభిషేక్, కైలాస్, మనోజ్, వంశీ, నిఖిల్ పెసర్ల తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అరెస్టులు అప్రజాస్వామ్యం

- విద్య సమస్యలు అడిగితే అరెస్టులా..?
- ఏఐఎస్ఎఫ్ ప్రభుత్వంపై ఆగ్రహం.
- పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి.





**ఇల్లంతకుంట/ప్రజావాణి :** విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ పిలుపునిచ్చిన "ఛలో అసెంబ్లీ" కార్యక్రమానికి ముందుగానే విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. బుధవారం తెల్లవారుజామున 04:00 గంటల సమయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ..... ప్రభుత్వం వైఖరిపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 27 నెలలు గడిచినా ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు.

విద్యార్థుల హక్కులు నిర్లక్ష్యం

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి కనీసం 30శాతం బడ్జెట్ కేటాయించాలని అన్నారు.

హాస్టళ్ల పరిస్థితి దారుణం

సంక్షేమ హాస్టళ్లలో డైట్, కాస్మోటిక్ ఛార్జీలు సకాలంలో అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక హాస్టళ్లు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని, సొంత భవనాల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదని విమర్శించారు.

**ప్రైవేట్ ఫీజులపై నియంత్రణ ఎక్కడ..?..**

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయడం లేదని ప్రశ్నించారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.

**అరెస్టులపై తీవ్ర హెచ్చరిక..**

విద్యార్థి ఉద్యమాలను అణచివేయడానికి ప్రభుత్వం నియంతృత్వ వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేయించిన ముఖ్యమంత్రి పై భవిష్యత్తులో విద్యార్థులు తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను బేషరతుగా విడుదల చేయాలని, లేకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

**అరెస్టు అయిన నాయకులు..**

ముందస్తు అరెస్టుల్లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, బండారి చందు గౌడ్, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు దొమ్మరి శ్రీహరి తదితరులను పోలీసులు ఇంటి వద్ద నుంచే అదుపులోకి తీసుకున్నారు.

# మందమర్రి లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

- ఎన్.హెచ్.ఏ.ఐ సిబ్బందికి బెల్లంపల్లి ఏసిపి దిశానిర్దేశం





**మందమర్రి( మన ప్రజావాణి) మార్చి 25:** రహదారి భద్రతే లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మందమర్రిలో ఎన్.హెచ్.ఏ.ఐ పెట్రోలింగ్ బృందాలతో బెల్లంపల్లి ఏసీపీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణలో పెట్రోలింగ్ పార్టీల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో సిబ్బందికి ఉండాల్సిన బాధ్యతలు, క్షేత్రస్థాయిలో వారు అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ముఖ్య అంశాలు:విధుల స్పష్టత: ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించడం, క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రికి తరలించడం వంటి అంశాలపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించారు. .ప్రమాదాల నివారణ: రహదారిపై నిలిచిపోయిన వాహనాల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అప్రమత్తత: రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేయాలని, వేగ పరిమితిని మించిన వాహనదారులను గుర్తించి హెచ్చరించాలని ఆదేశించారు. ప్రయాణికుల ప్రాణాలను కాపాడటమే ప్రథమ కర్తవ్యం గా ప్రతి ఒక్కరు పని చేయాలని ఎసిపి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ రమేష్, ఎస్సై నరేష్, కాసిపేట ఎస్ఐ, ఎన్.హెచ్.ఏ.ఐ సిబ్బంది, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి మహోత్సవ ఏర్పాట్లను సమర్థవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్








**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మార్చి 25):** శ్రీరామనవమి మహోత్సవాల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్ల పనులను సమర్థవంతంగా, సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్య, విద్యుత్, రహదారులు, ఇరిగేషన్ తదితర శాఖల ద్వారా చేపట్టిన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన రక్త నిల్వలు (బ్లడ్ ప్యాకెట్లు), అవసరమైన మందులు, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని హెలిప్యాడ్ ఏర్పాట్లు, బారికేడింగ్ తదితర పనుల పురోగతిని సమీక్షించారు. విద్యుత్ శాఖ అధికారులు ముందస్తుగా అన్ని లైన్లను తనిఖీ చేసి ఎటువంటి లూజ్ కనెక్షన్లు లేకుండా నిశితంగా పరిశీలనలు చేపట్టాలని సూచించారు. మహోత్సవాల సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు, వీఐపీలు విచ్చేసే అవకాశం ఉన్నందున దేవస్థానం పరిసర ప్రాంతాల్లోని అన్ని సెక్టార్లలో 24 గంటల పాటు సురక్షితమైన తాగునీటి సరఫరా నిరంతరంగా అందించడంతో పాటు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోదావరి స్నాన ఘాట్ల వద్ద భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, హెచ్చరిక బోర్డులు, బారికేడింగ్ ఏర్పాటు చేయడంతో పాటు గజతగాళ్లు (స్విమ్మర్లు) అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీరామనవమి మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండ

**● సర్పంచ్ నానుమాస కరుణాకర్.**

**చెన్నారావుపేట మార్చి 25 (ప్రజావాణి) :**ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ నిరుపేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందని పాత ముగ్దుంపురం సర్పంచ్ నానుమాస కరుణాకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాత ముగ్దుంపురం గ్రామంలో లబ్ధిదారునికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన అందజేశారు. వివరాల్లోకి వెళ్తే..గ్రామానికి చెందిన నాంపల్లి శ్యాం ప్రసాద్ ఇటీవల అనారోగ్యానికి గురై ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆర్థికంగా వెనుకబడిన ఆ కుటుంబ పరిస్థితిని గమనించిన సర్పంచ్ ఎమ్మెల్యే దొంతి మాధవ



రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు. ప్రభుత్వం స్పందించి రూ. 48,000 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ.. నిరుపేదలు అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో, ఈ సహాయం వారికి ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్వాల శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నానుమాస వీరస్వామి, వార్డు మెంబర్లు నాంపల్లి సంపత్, జన్ను రమేష్, మాదాసి అనిత, పటాన్ హసీనా, దొనికల రాజమాత, కొయ్యల స్వప్న, గద్దల ప్రశాంత్, మాదాసి రమేష్, పరికి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మధ్య తరహా పత్రికలను ప్రభుత్వం ఆదుకోవాలి..

- **ప్రతి జర్నలిస్టుకు అక్రీడిటేషన్, హెల్త్ కార్డులు ఇవ్వాలి..**
- **తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య..**

**సిద్దిపేట్,హుస్నాబాద్, మార్చి 25, ప్రజావాణి:**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతం నుండి బుధవారం రోజున హైదరాబాద్ సమాచార భవన్ ముందు తలపెట్టిన జర్నలిస్టు పోరాట హక్కుల కొరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి హుస్నాబాద్ ప్రాంతం నుండి జర్నలిస్టు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్




మిత్రులు తరలి వెళ్లారు. ఈ ఈ సందర్భంగా టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ జర్నలిస్టులపై వివక్ష నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జర్నలిస్టుల చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. తెలంగాణలో నడుస్తున్న చిన్న మధ్యతర పత్రికలను ప్రభుత్వం ఆదుకోవాలని, అడ్వర్టైజ్మెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలని, జర్నలిస్టులకు అక్రెడిటెషన్ కార్డులు హెల్త్ కార్డులు ఇవ్వాలని చిన్న మధ్య తరహా పత్రికలను ఎంఫానాల్మెంట్ చేర్చాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పందులుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులపై నిర్లక్ష్యం కొనసాగితే చలో అసెంబ్లీ కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ రెడ్డి, టి డబ్ల్యూ జేఎఫ్ కోఆర్డినేటర్ బాబురావు కేంద్ర కమిటీ సభ్యులు వరయోగుల మురలీధర్ స్వామి జిల్లా కార్యదర్శి మహ్మద్ ఖుద్రత్ అలీ ఉపాధ్యక్షుడు ఆకుల రాజు సభ్యులు చిట్టెంపెల్లి శ్రీనివాస్ రాష్ట్ర నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జూన్ 2027 నాటికి పోలవరం పూర్తి: కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వి.ఎల్. కంతారావు

**● క్షేత్రస్థాయిలో 5 గంటల పాటు సుదీర్ఘ సమీక్ష**

**ప్రజావాణి ప్రతినిధి రాజమహేంద్రవరం మార్చి 26 :**ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వి.ఎల్. కంతారావు స్పష్టం చేశారు. బుధవారం ఆయన ప్రాజెక్టు సందర్శించి, దాదాపు ఐదు గంటల పాటు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. అనంతరం పీపీఏ, రాష్ట్ర జలవనరుల శాఖ, నిర్మాణ సంస్థ ఎంఈఐఎల్ ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కీలక ఆదేశాలు మరియు ముఖ్యలక్ష్యం – జూన్ 2027: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన విధంగా, 2027 జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసేలా రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను కంతారావు సమీక్షించారు. ప్రాజెక్టు నిర్మాణంలో ప్రతి క్షణం విలువైనదని, చిన్నపాటి ఆలస్యం కూడా గడువుపై ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు. అధికారులు, కాంట్రాక్టర్లు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలని సూచించారు. కేంద్రం పూర్తి సహకారం: డిజైన్లకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయడంతో పాటు, ప్రాజెక్టు పూర్తికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. మెరుగైన సమన్వయం: గతంలో పీపీఏ కార్యాలయం హైదరాబాద్‌లో ఉండటం వల్ల సమన్వయ లోపం ఉండేదని, ఇప్పుడు



రాజమహేంద్రవరంకు మార్చడం వల్ల రోజువారీ పర్యవేక్షణ సులభతరమవుతుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన: కంతారావు తన పర్యటనలో బట్రెస్ డ్యామ్, దయాఫ్రాగమ్ వాల్ (గ్యాప్-1, గ్యాప్-2), డి-హిల్, జి-హిల్ వంటి కీలక భాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈఎన్సీ కె. నరసింహ మూర్తి.. పునరావాసం ( ఆర్ అండ్ ఆర్ ), భూసేకరణ పురోగతిపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. విద్యుత్ ప్రాజెక్టు అప్‌డేట్: పోలవరం హైడ్రోఎలెక్ట్రిక్ ప్రాజెక్టును కూడా సందర్శించిన కంతారావుకు, అధికారులు కీలక సమాచారం అందించారు. నిర్మాణ పనులు సమాంతరంగా జరుగుతున్నాయని, 2028 జనవరి నాటికి అన్ని విద్యుత్ యూనిట్లు పూర్తవుతాయని వివరించారు. ఈ పర్యటనలో ప్రాజెక్టు సీఈఓ యోగేశ్ పైతాంకర్, నూతన సీఈఓ సంజీవ్ వోహ్రా, పీపీఏ చీఫ్ ఇంజనీర్ కె. రమేష్, రాష్ట్ర ప్రభుత్వ సలహా





దారు ఎం. వెంకటేశ్వర రావు, సీఈ రామచంద్ర రావు, ఎంఈఐ ఎల్ ప్రతినిధులు సతీష్ బాబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రతీకగా సర్టిఫికెట్లు అందజేసి

- **విద్యార్థులకు వారి భవిష్యత్తు విద్య ప్రయాణం విజయవంతం**
- **లోటస్ పాండ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు**
- **నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం**
- **పాఠశాల చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు**

**జమ్మికుంట, మార్చి25 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణంలో ని లోటస్ పాండ్ పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ.. విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని, చిన్నారులలో మంచి విలువలు, క్రమశిక్షణ, జ్ఞానాన్ని పెంపొందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. లోటస్ పాండ్ స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి సంస్కారాలను



అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న విద్యాసంస్థగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని, చిన్నారులలో మంచి విలువలు, క్రమశిక్షణ, జ్ఞానాన్ని పెంపొందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. గ్రాడ్యుయేషన్ సందర్భంగా విద్యార్థులు అందించిన నృత్యాలు, పాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రతీకగా గ్రాడ్యుయేషన్ గౌన్స్ ధరింపజేసి సర్టిఫికెట్లు అందజేసి వారి భవిష్యత్తు విద్య ప్రయాణం విజయవంతంగా సాగాలని అతిథులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో





ప్రిన్సిపాల్ ఉదయ్ కిరణ్, పిన్నకిల్ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, టీచర్లు కవిత, హైమవతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# చౌడేపల్లి పంచాయతీకి వేలంపాట ద్వారా రూ. 11.81 లక్షల ఆదాయం

**మన ప్రజావాణి చౌడేపల్లి, మార్చి 25:**గ్రామ పంచాయతీ ఆదాయ వనరులను పెంపొందించేందుకు చౌడేపల్లి పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక వేలంపాట విజయవంతంగా పూర్తయ్యింది. ఈ వేలంపాట ద్వారా మొత్తం రూ. 11.81 లక్షల ఆదాయం సమకూరినట్లు మదనపల్లి డీఎల్పీఓ నాగరాజా తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వరుణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. వివిధ వనరులకు సంబంధించిన వసూళ్ల హక్కుల కోసం పలువురు ఆసక్తిగా పోటీ పడటంతో వేలం ఉత్సాహంగా సాగింది. వివరాల్లోకి వెళ్తే, గ్రామంలోని సంత గేటు వసూలు హక్కును ఒక సంవత్సరం కాలానికి గిరినాయుడు రూ. 9.90 లక్షలకు దక్కించుకోగా, ప్రైవేట్ బస్టాండ్ వసూలు హక్కును శ్రీరాములు రూ. 1.91 లక్షలకు సొంతం చేసుకున్నారు. ఈ రెండు ప్రధాన వనరుల ద్వారానే పంచాయతీకి గణనీయమైన ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. వేలంపాట ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడిందని, గ్రామాభివృద్ధి పనులకు ఈ నిధులను వినియోగించనున్నట్లు సర్పంచ్ వరుణ్ తెలిపారు. రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీటి సదుపాయాల మెరుగుదల వంటి అభివృద్ధి పనులకు ఈ ఆదాయం ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఇతర సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.



# బి టి కళాశాలలో అలరించిన సాంస్కృతిక సాంప్రదాయ పాటలు.



**మదనపల్లి మార్చి 25 ప్రజావాణి:** ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లి లోని బి సెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నెలవారి కార్యక్రమంలో భాగంగా మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి ఆధ్వర్యంలో మాసోత్సవ సాంప్రదాయ సాంస్కృతిక పాటల కార్యక్రమం పేరుతో మహిళా మణులకు, పాటలతో అవగాహన కల్పించి చైతన్య పరచడం జరిగింది. ఈ సందర్భంగా మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి చే నిర్వహిస్తున్న కార్యక్రమంలో బీటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గన్నవరం శ్రీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన సంస్కృతి కళాసంస్థ నిర్వహిస్తున్న సాంస్కృతిక సాంప్రదాయ పాటలతో మహిళలను చైతన్య పరుస్తూ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం గొప్ప విషయమని ఈలాంటి సంస్థలను ప్రోత్సహించడంలో అందరూ భాగస్వామ్యులు లు కావాలని కొనియాడారు. అనంతరం సంస్థ ప్రధాన కార్యదర్శి కలకట రెడ్డప్ప పాటలతో విద్యార్థులను,మహిళల సమస్యల పైన ఉద్వేగ భరితమైన ప్రసంగాలు పాటలు పాడి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం మన సంస్కృతి కళా సంస్థచే పలువురు మహిళా అధ్యాపకులకు సన్మానాలు చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మోహన్, బాబు,కవిత రాణి,అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మలిగి రాఘవరెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ చిన్నారెడ్డి, మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి శ్రీ అక్షర పాఠశాలలో దారుణం మైనర్ బాలికపై లైంగిక దాడి









**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**వనపర్తిలోని అక్షర టాలెంట్ ప్రైవేటు పాఠశాలలో 3వ తరగతి చదువుతున మైనర్ బాలికపై అదే పాఠశాలలో పనిచేస్తున్న వార్డెన్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన బుధవారం తీవ్ర కలకలం రేపింది. 2 రోజుల క్రితం జరిగినప్పటికీ పాఠశాల మేనేజ్మెంట్ దాచిపెట్టి నిందితుడిని తప్పించారని బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టడంతో ఎస్ ఐ త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపినట్లు తెలుస్తుంది ఈ వ్యవహారంపై పోలీసులు పూర్తి విచారణ చేపట్టి నిందితుని పట్టుకొని సరేనా శిక్ష విధించాలంటూ బాధిత తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికే పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసినట్లు సమాచారం

# టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ అధ్వర్యంలో ఏంఈఓకి వినతి పత్రం:



**భద్రాచలం/మన ప్రజావాణి (మార్చి 25):** టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్ అధ్యర్యంలో బుధవారం రోజు మండల విద్యాశాఖ అధికారి తోటమళ్ళ. రమకి ఉపాధ్యాయుల పలు సమస్యలపై ప్రాతినిధ్యం చేయడం జరిగిందని, వేసవికాలంలో ఎఫ్ఎల్ఎన్ 5 రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు 3 ఈఎల్ఎస్( సంపాదిత సెలవులు) మంజూరు చేయాలని, రెండవ దశ పంచాయతీ ఎన్నికలలో సెలవు దినాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు 2 సిసిఎల్'ఎస్(కంపాన్సేటరీ సెలవు) మంజూరు చేయాలని, జనగణన 2026 విధులకు ఉపాధ్యాయులను సీనియార్టీ ప్రాతిపదికన తీసుకోవాలని, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయులను జనగణన నుండి మినహాయించాలని, ప్రాతినిధ్యం చేయడం జరిగిందని మండల అధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రమ మాట్లాడుతూ సంఘం తరఫున ప్రాతినిధ్యం చేసిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పివిస్వి ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులు కె.పుష్పలత, కరుణ కుమార్, కోశాధికారి ఎస్.ఆశాలత, మండల కార్యదర్శి బి.బాలాజీ, ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్ కన్వీనర్ కె.సైదులు, మండల సాంస్కృతిక కమిటీ కన్వీనర్ పి.భారతి, సంఘ సీనియర్ సభ్యులు జి.వెంకటేశ్వర్లు, నాగ సువర్చల, బసవ రత్నం, రమాదేవి, రజిని, విజయలక్ష్మి, మమత, సరిత, రోజా రాణి, అమీనాభి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించిన కౌన్సిలర్ చింతల శ్రీనివాస్

**● మేదర్‌వాడలో విద్యుత్ బలోపేతం 100 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్‌ను 160 కె వి ఏ కి అప్‌గ్రేడ్**





**జమ్మికుంట మార్చి 25 (ప్రజావాణి):**జమ్మికుంట మేదర్‌వాడ బస్టాండ్ వెనుక ప్రాంతంలో ఉన్న 100 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్‌ను 160 కె వి ఏ సామర్థ్యంతో అప్‌గ్రేడ్ చేసి కొత్తగా ఫీడ్ అందించడం జరిగింది. వేసవికాలంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో అంతరాయాలు లేకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు ఈ చర్యలు చేపట్టారుఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఏ ఈజమ్మికుంట వార్డు కౌన్సిలర్ చింతల శ్రీనివాస్ పాల్గొని ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ అప్‌గ్రేడ్ ద్వారా ఆ ప్రాంత ప్రజలకు విద్యుత్ సమస్యలు తగ్గి, మెరుగైన సేవలు అందనున్నాయి.

# గుగ్గిళ్ల గ్రామంలో డ్రైనేజి నిర్మాణ పనులకు భూమి పూజ



**బెజ్జంకి, మార్చి 25(ప్రజా వాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అయిన 15 లక్షల రూపాయల సిసి డ్రైన్ (మురుగునీరు)కాలువ పనులను గుగ్గిళ్ళ గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దుగ్యానీ లావణ్య,వార్డు సభ్యులు కొంకటి సంపత్, పంతంగి వెంకటేష్,దుశెట్టి రాజిరెడ్డి, పోతూ భూలక్ష్మి, కొంకటి కుమార్, గుగ్గిళ్ల లావణ్య,ర్యాకం అనిత,సీత రేణుక, పంచాయితీ కార్యదర్శి కొంపల్లి వంశీధర్, కారాబార్ అశోక్,ఫీల్డ్ అసిస్టెంట్ ర్యాకం రాజు,సీత సంతోష్, గుగ్గిళ్ళ రాజేష్,దుగ్యాని మోహన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్ సమస్యల గురించి ప్రాజెక్టు డైరెక్టర్ ను కలిసిన గ్రామ సర్పంచ్ నరసింహులు...



**మార్చి 25 ప్రజావాణి చేగుంట మండలం :**
చేగుంట మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సమస్యలపై కామారెడ్డిలోని ఎన్.హెచ్.ఎ.ఐ కార్యాలయంలోని ప్రాజెక్టు డైరెక్టర్ (PD) గారికి రెడ్డిపల్లి కాలనీ లో సర్వీస్ రోడ్డు మరియు డ్రైన్ లేక ఇబ్బందులు పడుతున్న సందర్భంగా దృష్టిలో ఉంచుకొని సమస్య నివారణ కోసం నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి సర్పంచ్ నర్సింహ,పృథ్వీరాజ్ మరియు కారోబార్ నాగరాజు గార్లు పాల్గొనడం జరిగింది.

# మార్చ్ 26 రాష్ట్రవ్యాప్త బంద్‌కు కేయూపిఎంప సంపూర్ణ మద్దతు

### స్కాలర్షిప్ రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్

**హసన్ పర్తి** పిడియస్ యు పిలుపు మేరకు మార్చి 26న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త బంద్‌కు కాకతీయ యూనివర్సిటీ ప్రైవేట్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా హనుమకొండ రాంనగర్‌లో బంద్ పోస్టర్‌ను ప్రైవేట్ విద్యాసంస్థల యూనియన్ నాయకులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాస్టర్ జి డిగ్రీ కాలేజ్ చైర్మన్ సుందర్ రాజ్ మాట్లాడుతూ, ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ సమస్యనుఅత్యవసరంగా పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు.పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ,స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం కారణంగా ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు సర్టిఫికెట్లుఇవ్వలేకపోతున్నాయని అన్నారు. దీంతో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం విద్యారంగానికి కేటాయించాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేయూపిఎమ్ఎ వరంగల్ జిల్లా కార్యదర్శి గీతాంజలి మహిళా డిగ్రీ కాలేజ్‌కు చెందిన వేణుమాధవ్, సభ్యులు శర్వాణి, నారాయణ రెడ్డి, శ్రీ చైతన్య, సదానందం, జాగృతి మహేందర్, పిడిఎస్యు జిల్లా నాయకులు మోహన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీ పరిస్థితినీ పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనిలో వర్షకాలంలో వర్షాల కారణంగా డ్రైన్ సమస్య కారణంగా ఇళ్లలో నీరు చేరుతుందని అట్టి సమస్య పరిష్కారం కోసం శ్రీరామ హాస్పిటల్ నుండి అంబేద్కర్ కాలని వెళ్లి అండర్ గ్రౌండ్ డ్రానేజ్ లోపలికి వెళ్ళి డ్రానేజీ యొక్క పరిస్థితినీ పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈ డ్రైనేజీ రెండువైపుల నుండి వస్తున్నా మురికినీటితోపాటు ప్రజలు వాడి పడేసిన ప్లాస్టిక్ బాటిల్స్, కవర్స్,సంచులు ఎక్కువగా పేరుకుపోవడం వల్ల కొన్నిచోట్ల డ్రైన్ దెబ్బతినడం జరిగిందని రాబోయే వర్షకాలంలో ప్రజలకు ఎలాంటి వరదనీటి సమస్య తలెత్తకుండా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొలుగురి సురేష్, వడ్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి దేవాలయానికి ఎల్ఈడీ లైట్లు, ఎలక్ట్రికల్ సామాన్లు అందజేత

**(హనుమ కొండ** నగరంలోని ప్రసిద్ధపుణ్యక్షేత్రం భద్రకాళి దేవస్థానానికి కాసంఫ్యాషన్స్ అధినేత కోసం నమశివాయ, రమేష్ బాబు లు దేవాలయానికి 16 ఎల్ఈడి లైట్లు 20 వేల రూపాయల నగదును దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ భద్రకాళి దేవాలయ ఈవో రామల సునీత,ఆలయ సూపర్డెంట్ క్రాంతి కుమార్ సమీక్షంలో దేవాలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి తోనుపునూరి వీరన్న ఓరుగంటి పూర్ణ మోత్కూరి మయూరి రామేశ్వర్ జారతి వెంకన్న పాలడుగుల ఆంజనేయులు తొగురు క్రాంతి గాండ్ల స్రవంతి వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ జనరల్ సెక్రెటరీ దాచేపల్లి సీతారాం తదితరుల సమీక్షంలో ఆలయ సిబ్బందికి అందజేశారు.

# హాస్టల్ సదుపాయాలపై మండల స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ

**(కొత్తగూడ** జిల్లా విద్యాశాఖ అధికారి కొత్తగూడ మండలానికి స్పెషల్ ఆఫీసర్ వి. రాజేశ్వర్ కొత్తగూడ మండలం పరిధిలోని సాదిరెడ్డి పల్లె హాస్టల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న వసతులు, భోజన నాణ్యత, పరిశుభ్రత

# గండి పోచమ్మ అమ్మవారికి రూ. 1 లక్ష విరాళం అందజేసిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి

**ప్రజావాణి ప్రతినిధి దేవిపట్నం మర్చి 26 దేవీపట్నం:** మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను పురస్కరించుకుని, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ప్రకటించిన రూ. లక్ష విరాళాన్ని బుధవారం నాడు ఆలయ కమిటీకి అందజేశారు. గత శుక్రవారం జాతర సందర్భంగా ఈ విరాళాన్ని ప్రకటించిన ఎమ్మెల్యే, నేడు తన పిఏ చిన్నబాబు ద్వారా ఆ మొత్తాన్ని పంపించారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే పిఏ చిన్నబాబు ఈ నగదును కూటమి నాయకులు ఆలయ కమిటీ చైర్మన్ మలుగుల శ్రీనివాస్ రెడ్డికి అధికారికంగా అందజేశారు.ఈ సందర్భంగా ఇరువురు నాయకులు మాట్లాడుతూ పలు కీలక విషయాలను పేర్కొన్నారు:గత తొమ్మిది నెలలుగా అమ్మవారి ఆలయం ముంపునకు గురికావడంతో, ఆలయానికి వచ్చే ఆదాయ వనరులు పూర్తిగా నిలిచిపోయాయి.ఆలయ ఆర్థిక పరిస్థితిని, భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే శిరీష దేవి స్పందించి ఈ విరాళాన్ని ప్రకటించారు.ఎమ్మెల్యే చూపిన ఈ ఉదారతపై ఆలయ కమిటీ చైర్మన్ మరియు మండల కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడు సొసైటీ అధ్యక్షులు మాగపు బాబురావు, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు, మాజీ మండల అధ్యక్షులు మరి శేట్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి



గంగరాజు, ప్రధాన కార్యదర్శి దొరబాబు, బిజెపి ప్రధాన కార్యదర్శి అయినల వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ కాల సత్య రాజు అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి కారం పోచమ్మ, సీనియర్ నాయకులు రేలంగి రాంబాబు, బూత్ కన్వీనర్ డబ్బా నాని, మాజీ రాష్ట్ర యువత అధ్యక్షులు చవలం శివరామకృష్ణ,ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతుల పెద్ద సత్యనారాయణ, కరణం సత్యనారాయణ, మాదాసు సుబ్రహ్మణ్యం, పెనుముచ్చి వెంకన్న, ఐ టీడీపీ ప్రధాన కార్యదర్శి కుటుంబ రెడ్డి, బూత్ కన్వీనర్ పుట్టపల్లి మల్లేష్, జనసేన నాయకులు కట్టుమూరి వీరబాబు, మీడియా కోఆర్డినేటర్ దుర్గ, పోతుల గాంధీ , అయిన విల్లి భద్రం ,ప్రచార కార్యదర్శి పేరు గని ఏసు,సోదే అరుణ, కూటమి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# మైనర్ బాలికపై అఘాయిత్యం: నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష...

- **కామారెడ్డి జిల్లా కోర్టు సంచలన తీర్పు.. రూ. 30 వేల జరిమానా**

**ప్రజావాణి మార్చి :25 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**మైనర్ బాలికను నమ్మించి, ప్రేమ పేరుతో వంచించి లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి కామారెడ్డి జిల్లా కోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది. నిందితుడు ఎర్రోళ్ల శేఖర్‌కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 30 వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి డా. సిహెచ్. పివిఆర్. వరప్రసాద్ సోమవారం తీర్పు వెలువరించారు. ఆస్తి కోసం పక్కా పన్నాగం:కేసు వివరాల్లోకి వెళ్తే.. నిజాంసాగర్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన వివాహితుడు ఎర్రోళ్ల శేఖర్, అదే ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల మైనర్ బాలిక కుటుంబానికి ఉన్న ఆస్తిని దక్కించుకోవాలనే దురాశతో ఆమెపై కన్నేశాడు. బాలికకు మాయమాటలు చెప్పి నమ్మకం కలిగించాడు. 2023 మే 6వ తేదీన బాలిక తల్లి సంతకు వెళ్లిన సమయం చూసి, బాలికను బలవంతంగా వర్ని మండలం బడాపాడ్‌కు తీసుకెళ్లి తాళి కట్టాడు. అనంతరం హైదరాబాద్‌కు తరలించి ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు.



పోలీసుల నిశిత దర్యాప్తు: బాలిక అదృశ్యంపై తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో నిజాంసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలిక ఆచూకీ లభించిన తర్వాత, నిందితుడు చేసిన మోసం బయటపడటంతో వెంటనే కేసును పోక్సో (POCSO) చట్టం కిందకు మార్చి నిందితుడిని అరెస్ట్ చేశారు. అప్పటి నిజాంసాగర్ ఎస్‌హెచ్‌ఓ ఎన్. రాజు, బాన్సువాడ డీఎస్పీ కె. జగన్నాథ రెడ్డి నేతృత్వంలో శాస్త్రీయ సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను సేకరించి కోర్టులో పక్కాగా ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. న్యాయం గెలిచింది:కోర్టులో పోలీసుల తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. శేషు బలమైన వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి, నేరం రుజువు కావడంతో నిందితుడికి కఠిన శిక్ష ఖరారు చేశారు. జరిమానా చెల్లించని యెడల అదనపు శిక్ష అనుభవించాలని పేర్కొన్నారు.
పోలీసు బృందానికి ప్రశంసలు:
నేరస్థుడికి శిక్ష పడేలా సమర్థంగా పనిచేసిన పోలీసు అధికారులను కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, ఐపిఎస్ అభినందించారు. డీఎస్పీలు బి. విట్టల్ రెడ్డి, జగన్నాథ రెడ్డి, సీఐ తిరుపయ్య, ఎస్‌హెచ్‌ఓలు రాజు, శివకుమార్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ రామేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రీకాంత్ తమ విధుల్లో చూపిన చొరవను ఎస్పీ కొనియాడారు. చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే వారు చట్టం నుండి తప్పించుకోలేరని ఈ తీర్పు హెచ్చరికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# తల్లిదండ్రులు మీ పిల్లలకు సమయం ఇవ్వండి

ప్రస్తుతం ఒక్కపూట బడులు నడుస్తున్నాయి. త్వరలో వేసవి సెలవులు వస్తాయి. ఈ సమయంలోనే పిల్లలకు కాస్త విరామం దొరుకుతుంది. అదే సమయంలో కొన్ని ప్రమాదాలు కూడా పొంచి ఉంటాయి. కాబట్టి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.మరికొన్ని సూచనలు ఇవ్వాలి.

1. వీలుంటే రోజూ రెండు పూటలా వారితో కలిసి భోజనం చేయండి. లేదా కనీసం ఓ పూట అయినా వారితో కలిసి భోజనం చేయండి.వారికి మీరు పడే కష్టాలను సున్నితంగా వివరించండి. ఎంత శ్రమిస్తే డబ్బులు వస్తాయో తెలియచేయండి. అదే విధంగా ఆహార పదార్థాలు వృధా చెయ్యకుండా శిక్షణ ఇవ్వండి.
2. వాళ్ళు తిన్న భోజనం ప్లేటు ఎత్తడం, కడుక్కోవడం నేర్పించండి. వాళ్లకు శ్రమ విలువ తెలుస్తుంది. పని విలువ అర్థమౌతుంది. మన పని మనం చేసుకోవడం నామోషీ కాదని తెలుస్తుంది.పాఠశాలలో మేమూ చెబుతాం.
3. పిల్లల్ని వంటింట్లోకి రానివ్వండి. వారికి చిన్న చిన్న పనులు నేర్పండి .
4. ప్రతిరోజూ ఐదు కొత్త ఆంగ్ల పదాలు తెలుగు కొత్త పదాలు సామెతలు కథలు నేర్చుకునేటట్టు చూడండి.ఫోన్ కు కాస్తంత దూరంగా ఉండమని చెప్పండి.5. మీ ఇంటి చుట్టుపక్కల వారితో పరిచయం చేసుకోమనండి. వాళ్ళతో ఒక అనుబంధం ఏర్పడనివ్వండి.అదే సమయంలో కొత్త వ్యక్తుల పట్ల



అప్రమత్తంగా ఉండమని చెప్పండి.

6. అమ్మమ్మ, బామ్మ , తాతగార్లతో కొన్నిరోజుల పాటు గడపనివ్వండి. పెద్దవారితో ఒక చక్కటి అనుబంధం ఏర్పడనివ్వండి. పెద్దవారి ప్రేమాభిమానాలు వారికి చాలా ఉపయోగం.వీలుంటే నేను పోస్ట్ చేసే కథను చదవమని చెప్పండి.
7. ?7. మీ పిల్లల్ని మీరు పనిచేసే చోటుకు అప్పుడప్పుడు తీసుకెళ్లండి. మీరెంత కష్టపడి పనిచేయడమే కాదు, వారికి మీ కష్టార్జిత విలువ తెలుస్తుంది.
8. వీలుంటే కొత్త ప్రాంతాలకు తీసుకొని వెళ్ళండి. పిల్లల ముందు ఉపాధ్యాయ సిబ్బందిని నిందించ వద్దు.మీరు కూడా నిందలు వేసుకోవద్దు.
9. వాళ్ళకి మొక్కలు నాటడం, మొక్కల సంరక్షణ లాంటి పనులు చేయించండి. వాళ్లకు చెట్ల గురించి, వాటి ప్రాముఖ్యత గురించి తెలియచేయండి.
10. మీ చిన్ననాటి అనుభవాలను వారికి తెలియచేయండి. మీ కుటుంబ చరిత్ర గురించి అవగాహన కల్పించండి.అదే విధంగా మహనీయుల చరిత్రలను చదువమనండి.
11. పిల్లలు సెలవులలో పూర్తిగా ఇంట్లో ఉండకూడదు , బయట అడుకోవాలి అని ప్రోత్సహించండి. పిల్లలకు ఆటల్లో గాయపడడం సహజం, అలాగే ఆటలాడితే మురికిగా అవ్వడం కూడా సాధారణం. వాళ్ళకి నొప్పి తెలీనివ్వండి. అస్తమాను కుర్చీల్లో కూర్చుంటే బద్ధకస్తులుగా తయారౌతారు.వారికి ఆత్మ విశ్వాసం అవసరం. సొంతంగా ఆలోచనలు చేయమనండి.
12. అయితే ఆడుకునే టప్పుడు తగు జాగ్రత్తలు చెప్పండి.వారి స్నేహాలను గమనించండి. చెడు స్నేహాలకు దూరంగా ఉండమని చెప్పండి.
13. ఫ్రిజ్ వాటర్ ఇవ్వకండి. కూల్ డ్రింక్స్ అసలే వద్దు. వేసవి జాగ్రత్తలు చెప్పండి.

చివరిగా చెప్పేది ఏమిటంటే చదువు పేరుతో చిన్న పిల్లల్ని దూర ప్రాంతాలకు పంపకండి.కొంచం పెద్దయితే ఎలాగూ వారు మన దగ్గర ఉండరు.వారు మనకే కాదు. రేపటి భారత దేశానికి వారసులు కూడా.

**కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా 9848445124**

# జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో జెపీఎల్ క్రికెట్ టోర్నమెంట్.

**ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ .**

**జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి.**
జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో జమ్మికుంట ప్రీమియం లీగ్ జేపిఎల్ త్రీ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని,క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,జట్టు భావనను పెంపొందిస్తాయని తెలుపుతూ ప్రస్తుత యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా ప్రస్తుత పరిస్థితులలో తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని క్రీడల పట్ల శ్రద్ధ చూపించి ఏదో ఒక క్రీడా పై నైపుణ్యత సాధించాలని తల్లిదండ్రులపై గౌరవం చూపించాలని తెలుపుతూ ఇలాంటి టోర్నమెంట్లు స్థానిక ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ అన్ని జట్లు



క్రీడాస్ఫూర్తితో పోటీ పడాలని సూచించారు. జె పి ఎల్ త్రీ నిర్వాహకులు క్రీడాకారులు చైర్మన్ ప్రశాంత్ కుమార్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ ,స్థానిక కౌన్సిలర్ దిడ్డి కోమల,దిడ్డి రాము మాచెర్ల రాజు, కందాల రాము, శ్రీనివాస్,రాము క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టిన బ్యూటీ

టీమ్ ఇండియా స్టార్ ఆల్-రౌండర్ హార్దిక్ పాండ్యా సోదరుడు, ఆర్‌సీబీ స్టార్ ఆటగాడు క్రునాల్ పాండ్యా పుట్టినరోజు సందర్భంగా (మార్చి 24) పలువురు క్రికెటర్లు శుభాకాంక్షలు తెలిపారు. అయితే బర్త్‌డే రోజు సొంత తమ్ముడి వల్లే క్రునాల్ కలత చెందాడని అంటున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభం కాబోతోంది. ఇప్పటికే పాండ్యా బ్రదర్స్ తమ జట్లతో కలిసి ప్రాక్టీస్ మొదలెట్టేశారు. అయితే క్రునాల్ పాండ్యా పుట్టినరోజు సందర్భంగా తమ్ముడు హార్దిక్ పాండ్యా శుభాకాంక్షలు తెలపకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. వారిద్దరి మధ్య మనస్ఫర్థలు వచ్చాయని చర్చ జరుగుతోంది.క్రునాల్ పాండ్యా పుట్టినరోజున, అతని భార్య పంఖురి శర్మ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ షేర్ చేసి అతనికి శుభాకాంక్షలు తెలిపారు. "నీ మనసు, నీ ప్రేమ, అన్నీ నాకు తెలుసు. ఆ విషయాన్ని నీకు గుర్తు చేయాలను కుంటున్నాను. నువ్వు చాలా అందమైన జీవితాన్ని గడిపావు. కుటుంబం, క్రికెట్‌తో సహా ప్రతీదాన్నీ నువ్వు ప్రశాంతంగా, ధైర్యంగా నిర్వహిస్తావు," అని పంఖురి శర్మ పోస్ట్ చేసింది. భార్య పంఖురి శర్మ పెట్టిన ఎమోషనల్ పోస్ట్‌కు భర్త కృనాల్ పాండ్యా కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఈ క్రమంలో కృనాల్ పాండ్యా సోదరుడు హార్దిక్ పాండ్యా అసలు ఎక్కడున్నాడనే ప్రశ్న తలెత్తుతోంది. ఎందుకంటే ప్రతి ఏటా కృనాల్ పాండ్యా పుట్టినరోజున అందరూ సంతోషంగా కలిసి ఉంటారు. కానీ ఈసారి హార్దిక్ పాండ్యా కనీసం విషెస్ చెప్పలేదని ఫ్యాన్స్ అంటున్నారు. హార్దిక్ పాండ్యా వదిన పంఖురి శర్మ పోస్ట్ చేసిన ఫోటో తర్వాత, 'హార్దిక్ పాండ్యా ఎక్కడ', 'అతను క్రునాల్ పాండ్యాకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఎందుకు చెప్పలేదు' వంటి ప్రశ్నలను అభిమానులు అడుగుతున్నారు. ఈలోగా, హార్దిక్ పాండ్యా సోషల్ మీడియా ఖాతాలను కూడా పరిశీలించగా, అతను క్రునాల్ పాండ్యాకు ఒక్క శుభాకాంక్షలు కూడా చెప్పలేదని స్పష్టమవుతోంది. ఒకప్పుడు వాళ్లిద్దరూ తమ పుట్టినరోజులను కలిసి జరుపుకునేవారు. చాలా కార్యక్రమాలలో ఇద్దరూ కలిసే కనిపించేవారు. కానీ హార్దిక్ జీవితంలోకి మహికా శర్మ వచ్చినప్పటి నుండి, ఆ ఇద్దరు సోదరుల మధ్య మనస్పర్థలు వచ్చాయని వదంతులు వస్తున్నాయి. పాండ్యా సోదరుల మధ్య పెద్ద గొడవ జరిగిందని సోషల్ మీడియాలో చాలా చర్చ జరుగుతోంది. కానీ ఈ గొడవకు ఖచ్చితమైన కారణం తెలియరాలేదు.



# ధోనీతో పర్సనల్‌గా మాట్లాడతా..

## • టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ

ఐపీఎల్ 2026 సీజన్ కౌంట్ డౌన్ కొనసాగుతున్న వేళ క్రికెట్ ప్రపంచంలో అభిమానులును ఓ ప్రశ్న వెంటాడుతోంది. అదే 'ఎంఎస్ ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ సీజనా' అనే ప్రశ్న ప్రతి ఒక్కరి మదిలో మెదులుతోంది. 44 ఏళ్ల వయస్సులో తన 19వ ఐపీఎల్ సీజన్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో ధోనీ రిటైర్మెంట్‌పై గత కొన్నాళ్లుగా ఊహాగానాలు వస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఈ విషయంపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.ధోనీ భవిష్యత్తు గురించి మీడియా ప్రతినిధులు సౌరవ్ గంగూలీని ప్రశ్నించగా.. ఆయన చాలా వ్యూహాత్మకంగా సమాధానమిచ్చాడు. "ధోనీ ఏం చేయాలో నేను ధోనీకే చెబుతాను కానీ మీడియాకు కాదు' అంటూ గంగూలీ స్పష్టం చేశారు. దీనిపై తానే స్వయంగా ఎంఎస్ ధోనీతో పర్సనల్‌గా మాట్లాడతానని దాదా సంకేతాలిచ్చాడు. దీంతో ధోనీ రిటైర్మెంట్ ప్లాన్ పై గంగూలీకి ముందే తెలుసా.. అనే చర్చ మొదలైంది.ప్రముఖ వ్యాఖ్యాత ఆకాష్ చోప్రా మాత్రం ఈ సీజనే ధోనీకి ఆఖరిదని బలంగా నమ్ముతున్నాడు. దీనికి ప్రధాన కారణం సంజూ శాంసన్ సీఎస్కేలోకి రావడం. సీఎస్కే రవీంద్ర జడేజా, సామ్ కరన్‌లను ఇచ్చి రాజస్థాన్ రాయల్స్ నుంచి సంజూ శాంసన్‌ను రూ.18 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే.

సంజూ శాంసన్ ఇప్పుడు ధోనీ వారసుడిగా సిద్ధంగా ఉన్నాడని.. వికెట్ కీపింగ్ బాధ్యతలు కూడా సంజూనే తీసుకునే అవకాశం ఉందని ఆకాష్ చోప్రా విశ్లేషించాడు. ఎంఎస్ ధోనీ కేవలం ఇంపాక్ట్ ప్లేయర్ గా మాత్రమే కనిపిస్తే.. ఇదే ఆయనకు వీడ్కోలు పలకడానికి సరైన సమయమని ఆకాష్ చోప్రా పేర్కొన్నాడు.ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ పూర్తి స్థాయిలో రుతురాజ్ గైక్వాడ్ టీంగా మారిపోయింది. జట్టు యాజమాన్యం కూడా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆయుష్ మాత్రే, ప్రశాంత్ వీర్ వంటి యువ ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంది. ఇటీవల జరిగిన 'ROAR 26' ఈవెంట్‌లో ధోనీ స్వయంగా సంజు శాంసన్, శివమ్ దూబేలను గౌరవించడం చూస్తుంటే.. నాయకత్వ బాధ్యతలను తన వారసులకు అప్పగించే ప్రక్రియ మొదలైందని స్పష్టమవుతోంది. ఎంఎస్ ధోనీ ఈ సీజన్ లో మెంటర్-కమ్-ప్లేయర్ పాత్రలో కనిపిస్తారా లేదా తనదైన శైలిలో హెలికాప్టర్ షాట్లతో కెరీర్‌ను ఘనంగా ముగిస్తారా అనేది మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది.

# దక్షిణాఫ్రికాదే టీ20 సిరీస్..

## - ఐదో టీ20లో న్యూజిలాండ్‌పై ఘన విజయం



సొంత గడ్డపై న్యూజిలాండ్ జట్టుకు పరాభవం ఎదురైంది. 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను దక్షిణాఫ్రికా కైవసం చేసుకుంది. బుధవారం క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరిగిన ఐదో టీ20 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 33 పరుగుల తేడాతో న్యూజిలాండ్ జట్టుపై గెలుపొందింది. తద్వారా టీ20 సిరీస్‌ను 3-2తో గెలుపొందింది.ఐదో టీ20 మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 187 పరుగులు సాధించింది. సఫారీ బ్యాటర్లలో కానర్ ఎస్టర్‌హుయిజెన్ (75; 33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసకర హాఫ్ సెంచరీ చేశాడు. రూబిన్ హెర్మాన్ (39), వియాన్ ముల్డర్ (31), డయాన్ ఫోరెస్టర్ (21 నాటౌట్) రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో బెన్ సియర్స్ రెండు వికెట్లు పడగొట్టగా.. జాకరీ ఫౌల్క్స్, జోష్ క్లార్క్సన్ చెరో వికెట్ సాధించారు. అనంతరం 188 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ టీమ్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులకే పరిమితమైంది. న్యూజిలాండ్ బ్యాటర్లలో బెవోన్ జాకబ్స్ (36; 19 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించాడు. జేమ్స్ నీషమ్ (24), డేన్ క్లీవర్ (24) లు పర్వాలేదనిపించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్‌మాన్, గెరాల్డ్ కోట్జీ, వియాన్ ముల్డర్‌లు తలా రెండు వికెట్లు సాధించారు. కేశవ్ మహారాజ్ ఓ వికెట్ పడగొట్టాడు.

# ఆర్సీబీ నూతన ఛైర్మన్‌గా ఆర్యమన్ బిర్లా



ఐపీఎల్ చరిత్రలోనే ఓ సరికొత్త అధ్యాయం మొదలైంది. క్రికెట్ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన జట్లలో ఒకటైన ఆర్సీబీ యాజమాన్యం మారింది. ఆదిత్య బిర్లా గ్రూప్ నేతృత్వంలోని కన్సార్టియం సుమారు 1.78 బిలియన్ డాలర్ల(రూ.16 వేల కోట్లకు పైగా) భారీ మొత్తాన్ని వెచ్చించి ఈ జట్టును కొనుగోలు చేసింది. బ్రిటన్‌కు చెందిన డయాజియో అనుబంధ సంస్థ 'యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్' నుంచి ఆర్సీబీ పురుషుల, మహిళల జట్లపై పూర్తి 100 శాతం వాటాను ఈ కన్సార్టియం సొంతం చేసుకుంది. ఈ భారీ ఒప్పందంతో ఐపీఎల్ జట్ల విలువ ఒక్కసారిగా ఆకాశాన్ని తాకింది.ఈ కీలక మార్పు తర్వాత ప్రఖ్యాత పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా కుమారుడు ఆర్యమన్ బిర్లా(28) ఆర్సీబీ నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆర్యమన్ బిర్లా కేవలం వ్యాపార కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి మాత్రమే కాదు.. ఆయనకు క్రికెట్‌తో అనుబంధం ఉంది. మధ్యప్రదేశ్ తరఫున ఫస్ట్-క్లాస్ క్రికెట్ ఆడిన అనుభవం ఆర్యమన్ బిర్లాకు ఉంది. ఈడెన్ గార్డెన్స్‌లో బెంగాల్ జట్టుపై సెంచరీ సాధించిన రికార్డు కూడా ఆయన పేరిట నమోదైంది. ప్రస్తుతం ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్‌తో కలిసి గతంలో ఆయన డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం విశేషం.ఆర్యమన్ బిర్లా ప్రయాణం చాలా ఆసక్తికరంగా సాగింది. 2018 ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆయనను రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే ఆ సమయంలో ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం కూడా రాలేదు. 2020లో తీవ్ర మానసిక ఒత్తిడి కారణంగా క్రికెట్ నుంచి విరామం తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ తనను తాను అర్థం చేసుకోవడానికి ఆ విరామం తీసుకున్న ఆర్యమన్ బిర్లా.. ఇప్పుడు తన తండ్రి వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపిస్తూనే.. ఏకంగా ఓ ఐపీఎల్ జట్టుకే అధిపతిగా తిరిగి రావడం క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ కొనుగోలులో ఆదిత్య బిర్లా గ్రూప్‌తో పాటు టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్, అమెరికాకు చెందిన డేవిడ్ బ్లిట్జర్ 'బోల్డ్ వెంచర్స్', బ్లాక్‌స్టోన్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ భాగస్వాములుగా ఉన్నాయి. క్రీడలు, మీడియా, వ్యాపార రంగాలలో ఉన్న అనుభవాన్ని రంగరించి ఆర్సీబీని అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టాలని వీరు భావిస్తున్నారు. ఆర్సీబీ ఎదుగుదలలో భాగస్వామి కావడం తన అదృష్టమని ఆర్యమన్ బిర్లా పేర్కొన్నారు.

# రాజస్థాన్ రాయల్స్ వాటా దక్కించుకున్న షేన్ వార్న్



రాజస్థాన్ రాయల్స్ విక్రయంతో ఆస్ట్రేలియా దిగ్గజం, దివంగత క్రికెటర్ షేన్ వార్న్ కుటుంబానికి భారీ జాక్‌పాట్ తగిలింది. ఫ్రాంచైజీ విక్రయించగా వచ్చిన మొత్తంలో వార్న్ ఫ్యామిలీకి 3 శాతం వాటా దక్కనుంది. దీంతో అతడి కుటుంబానికి రూ.400o కోట్లు దక్కనున్నాయి. 2008 ఐపీఎల్ తొలి సీజన్‌కుగానూ రాజస్థాన్ రాయల్స్ షేన్ వార్న్‌ను దక్కించుకుంది. అతడు 2008-2011 మధ్య కాలంలో నాలుగు సీజన్లపాటు రాజస్థాన్‌కు ఆడాడు. ఈ సమయంలో వార్న్ మొత్తం రూ.9.35 కోట్ల శాలరీ అందుకున్నాడు. అయితే శాలరీతోపాటు రాజస్థాన్‌కు ఆడినన్ని రోజులు ఫ్రాంచైజీ నుంచి ఏటా 0.75 శాతం వాటా దక్కించుకున్నాడు. అలా ఆర్ఆర్ తరఫున నాలుగు సీజన్లు ఆడిన వార్న్‌కు మొత్తం 3 శాతం వాటా దక్కింది. గత 18ఏళ్లుగా వాటా అలాగే కొనసాగుతూ వచ్చింది. తాజాగా రాజస్థాన్ ఫ్రాంచైజీని విక్రయించారు. ఈ మొత్తం ఫ్రాంచైజీని అమెరికాకు చెందిన వ్యాపారవేత్త కల్ సొమానీకు చెందిన కన్సార్షియం రూ.15,300 కోట్ల ధరకు ఈ ఫ్రాంఛైజీని దక్కించుకుంది. దీంతో ఈ 3 శాతం వాటా విలువ కూడా అమాంతం పెరిగింది. అందులో సుమారు రూ.460 కోట్ల దాకా వార్న్ కుటుంబానికి అందుతాయని ప్రచారం సాగుతోంది. అయితే రాజస్థాన్ విక్రయం డీల్‌కు బీసీసీఐ ఆమోదం తెలుపాల్సి ఉంది.ఐపీఎల్ టైటిల్ అందుకున్న తొలి కెప్టెన్‌గా వార్న్ పేరిట అరుదైన రికార్డు ఉంది. తొలి సీజన్ (2008)లోనే రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అతడు జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. ఫైనల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై రాజస్థాన్ విజయం సాధించింది. ఆ సీజన్‌లో అతడు 15 మ్యాచ్‌ల్లో 19 వికెట్లతో రాణించాడు. ఆ తర్వాత మూడు సీజన్లపాటు ఐపీఎల్ ఆడాడు. 2011 తర్వాత ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. ఓవరాల్‌గా వార్న్ ఐపీఎల్‌లో 54 మ్యాచ్‌ల్లో 57 వికెట్లు పడగొట్టాడు.వార్న్‌కు ముగ్గురు పిల్లలున్నారు. ఒకవేళ రాజస్థాన్ నుంచి ఈ షేర్ దక్కితే అది తమ పిల్లలకు చేరే అవకాశం ఉంది. వార్న్ తన భార్య సిమోన్ కల్లహన్‌కు 2005లో విడాకులు ఇచ్చాడు. దీంతో వాళ్ల 10ఏళ్ల వివాహ బంధానికి తెరపడింది. ఇక 52ఏళ్ల వయసులో వార్న్ 2022 మార్చి 04న గుండెపోటుతో మరణించాడు.

# ఐపీఎల్ నుంచి బెన్ డకెట్ అవుట్: ఢిల్లీ క్యాపిటల్స్‌కు బిగ్ షాక్..

ఐపీఎల్ 2026 సీజన్ కౌంట్‌డౌన్ కొనసాగుతున్న వేళ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఇంగ్లండ్ స్టార్ ఓపెనర్ బెన్ డకెట్ వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంతో టోర్నమెంట్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడంతో బెన్ డకెట్ ఐపీఎల్ కెరీర్ ప్రమాదంలో పడింది.ఐపీఎల్ 2026 వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రూ.2 కోట్ల భారీ ధరకు బెన్ డకెట్‌ను కొనుగోలు చేసింది. టాపార్డర్‌లో జట్టుకు బలాన్నిస్తాడని భావించిన నేపథ్యంలో బెన్ డకెట్ అనూహ్య నిర్ణయాన్ని తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ సీజన్ కోసం డకెట్ తనను తాను శారీరకంగా, మానసికంగా సిద్ధం చేసుకోవాలని.. అందుకే ఈ సీజన్ ఆడటం లేదని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు.బీసీసీఐ గతేడాది ప్రవేశపెట్టిన కఠిన నిబంధనల ప్రకారం.. వేలంలో అమ్ముడుపోయిన ఏ విదేశీ ఆటగాడైనా, సరైన వైద్య కారణాలు లేకుండా టోర్నీ ప్రారంభానికి ముందు తప్పుకుంటే వారిపై రెండేళ్ల పాటు నిషేధం విధిస్తారు.

ఈ నిబంధన అమలైతే బెన్ డకెట్ ఐపీఎల్ 2026తో పాటు 2027, 2028 వేలంలో కూడా పాల్గొనే అవకాశం ఉండదు. బెన్ డకెట్ నేరుగా 2029 ఐపీఎల్ సీజన్‌లోనే మళ్లీ ఎంట్రీ ఇవ్వగలడు. గతంలో హ్యారీ బ్రూక్ కూడా ఇలాంటి చర్యలనే ఎదుర్కోవడం గమనార్హం.తన నిర్ణయంపై స్పందిస్తూ బెన్ డకెట్ భావోద్వేగపూరిత పోస్ట్ చేశాడు. "ఇది చాలా కఠినమైన నిర్ణయం. ఇంగ్లండ్ తరఫున ఆడటమే నా మొదట



ప్రాధాన్యత. అంతర్జాతీయ సీజన్ కంటే ముందు నేను శారీరకంగా, మానసిక దృఢంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఢిల్లీ ఫ్రాంచైజీకి, అభిమానులకు కలిగిన ఇబ్బందికి క్షమాపణలు కోరుతున్నాను." అని బెన్ డకెట్ పేర్కొన్నాడు.

గురువారం, మార్చి 26, 2026
మన సమస్త ప్రజావాణి తెలుగు డైలీ



## జూనియర్ ఎన్టీఆర్ కోసం మొదట ‘లవ్ స్టోరీ‘..
### కొడాలి నాని ఎంట్రీతో మారిన కథ



టాలీవుడ్ మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్ అంటేనే హై–వోల్టేజ్ యాక్షన్ సీన్లు, పవర్ ఫుల్ డైలాగులు గుర్తొస్తాయి. జూనియర్ ఎన్టీఆర్ కెరీర్‌ను మలుపు తిప్పిన ‘ఆది‘ సినిమా వెనుక ఉన్న ఒక కథ గురించి ఆయన తాజాగా వివరించారు. వినాయక్ తన కెరీర్ ఆరంభంలో తారక్ కోసం ఒక క్యూట్ లవ్ స్టోరీని సిద్ధం చేశారట. అప్పట్లో తారక్ ఇమేజ్‌ను బట్టి ఒక రొమాంటిక్ ఎంటర్టైనర్ తీస్తే బాగుంటుందని ఆయన భావించారట.వినాయక్ తారక్‌కు కథ చెబుతున్న సమయంలో అక్కడికి వచ్చిన కొడాలి నాని జోక్యం చేసుకుని.. “మా హీరోతో లవ్ స్టోరీ వద్దు. మాస్ జనాన్ని ఊపేసే ఒక పక్కా కమర్షియల్ సినిమా తీయండి“ అని సూచించారట. ఆ మాట వినాయక్ ఆలోచనా దృక్పథాన్ని మార్చేసింది. వెంటనే లవ్ స్టోరీని పక్కన పెట్టి, రాయలసీమ ఫ్యాక్షన్ నేపథ్యంలో ‘ఆది‘ కథను సిద్ధం చేశారట.‘ఆది‘ సినిమాతోనే తారక్ ఒక కంప్లీట్ మాస్ హీరోగా ఎదిగారు. ‘అమ్మ తోడు.. అడ్డంగా నరికేస్తా‘ అనే డైలాగ్ అప్పట్లో ఒక ఊపు ఊపింది. 2002లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడమే కాకుండా, వినాయక్ ను స్టార్ డైరెక్టర్‌గా నిలబెట్టింది.

# సీనియర్ హీరోల యంగ్ స్ట్రాటజీ!



టాలీవుడ్ లో ఇప్పుడు ఒక సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. ఒకప్పుడు సీనియర్ హీరోలు కేవలం అనుభవజ్ఞులైన దర్శకులతోనే పనిచేయడానికి మొగ్గు చూపేవారు. కానీ మారుతున్న ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా తమను తాము కొత్తగా ఆవిష్కరించుకోవడానికి సీనియర్ స్టార్లు యంగ్ డైరెక్టర్ల వైపు చూస్తున్నారు. ఈ యంగ్ స్ట్రాటజీ టాలీవుడ్‌లో సరికొత్త రికార్డులకు పునాది వేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి ఈ విషయంలో ముందు వరుసలో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు చిత్రంతో 400 కోట్ల వసూళ్లు సాధించి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటారు.తాజాగా చిరంజీవి దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ కల్ట్ చిత్రం చేయడానికి రెడీ అవుతున్నారు. దర్శకుడిగా శ్రీకాంత్ కు ఇది మూడవ చిత్రం మాత్రమే. అయినా అన్నయ్య ఎక్కడా వెనక్కి తగ్గలేదు. తన మార్క్ హిట్ ఇస్తాడు? అనే నమ్మకంతో ముందుకెళ్తున్నారు. ఈ చిత్రాన్ని నేచురల్ స్టార్ నాని సమర్పించడం అన్నది మరో ఎత్తు. ఈ ఛాన్స్ తో చిరంజీవి కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోని ఎనర్జీతో మరో సినిమా చేస్తున్నారని క్లారిటీ వచ్చేసింది. అలాగే నటసింహ నందమూరి బాలకృష్ణ కూడా పంథా మార్చుకున్నారు. వరుస హిట్లతో దూసుకుపోతున్న బాలయ్య తన 112వ సినిమా కోసం సరిపోదా శనివారం ఫేమ్ వివేక్ ఆత్రేయకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. క్లాస్ కథలు రాసే వివేక్ ఆత్రేయ బాలయ్య కోసం ఓ పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ క్రేజీ కాంబినేషన్ 2027 సమ్మర్ కానుకగా విడుదలయ్యే అవకాశం ఉంది. బాలయ్య మాస్ ఇమేజ్‌కు వివేక్ ఇంటెలిజెంట్ స్క్రీన్‌ప్లే తోడైతే బాక్సాఫీస్ వద్ద జాతరే. అక్కినేని నాగార్జున తొలి నుంచి కొత్త దర్శకులను ప్రోత్సహించడంలో ముందుంటారు. తాజాగా తన ప్రతిష్టాత్మక 100వ సినిమా బాధ్యతలను కోలీవుడ్ యంగ్ డైరెక్టర్ కార్తీక్ తంగవేలుకు అప్పగించిన సంగతి తెలిసిందే. దర్శకుడిగా కార్తీక్ కి పెద్దగా అనుభవం లేదు. తొలి సినిమా కూడా భారీ విజయం సాధించింది లేదు.కానీ నాగ్, కార్తీక్ కథను, మేకింగ్ ను నమ్మి ముందుకెళ్తున్నారు. ల్యాండ్ మార్క్ చిత్రాన్నే కార్తీక్ చేతుల్లో పెట్టారంటే యంగ్ మేకర్ ని కింగ్ ఎంతగా నమ్ముతున్నారు? అన్నది అర్థం పడుతుంది. నాగ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోయే చిత్రమవుతుందని అభిమానులంతా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. విక్టరీ వెంకటేష్ కూడా ఈ యంగ్ డైరెక్టర్ల రేసులో వెనుకబడలేదు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఆదర్శ కుటుంబం పూర్తి చేసిన వెంటనే తన ఫేవరెట్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో మరోసారి చేతులు కలపనున్నారు. ఈ చిత్రంలో నందమూరి కళ్యాణ్ రామ్ కూడా ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. దగుబాటి – నందమూరి హీరోలను ఒకే తెరపై చూపించడం అనీల్ కు ఇదే తొలిసారి. 2027 సంక్రాంతికి ఒక క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌ను అందించబోతున్నారు. మొత్తానికి టాలీవుడ్ సీనియర్ హీరోలు తమ అనుభవాన్ని యంగ్ డైరెక్టర్ల కొత్త ఆలోచనలతో జోడించి బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఈ మార్పు కేవలం వసూళ్లకే కాకుండా తెలుగు సినిమా పరిధిని పెంచడానికి కూడా దోహదపడుతోంది.

## దుల్కర్ సల్మాన్ గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించిన శృతి హాసన్



వెండితెరపై స్టార్ కిడ్స్‌గా అడుగుపెట్టిన శృతి హాసన్, దుల్కర్ సల్మాన్ తమకంటూ మంచి గుర్తింపును తెచ్చుకున్నారు. మరోవైపు, వీరి మధ్య చిన్నప్పటి నుంచే ఒక వింతైన స్నేహం ఉందన్న విషయం తాజాగా బయటపడింది. వీరిద్దరూ చెన్నైలోని ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారన్న వార్త అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న శృతి... దుల్కర్‌తో తనకున్న స్పెషల్ మెమొరీస్‌ను పంచుకున్నారు.తామిద్దరూ చెన్నైలోని రెండు వేర్వేరు ప్రముఖ పాఠశాలల్లో క్లాస్‌మేట్స్‌గా ఉన్నామని, స్టార్ కిడ్స్ అనే ఫీలింగ్ లేకుండా చాలా సాధారణంగా పెరిగామని శృతి చెప్పుకొచ్చారు. స్కూల్లో ఉన్నప్పుడు దుల్కర్ తనను ‘సోంబి’ అని పిలిచి ఆటపట్టించేవాడట. దానికి కారణం.. అప్పట్లో స్కూల్ ఫంక్షన్‌లో శృతి ‘సోంబి‘ అనే పాటను పాడటమే. ఆ పాట విన్నప్పటి నుంచి దుల్కర్‌కు ఆమె పేరు ‘సోంబి‘ అయిపోయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, స్కూల్లో ఉన్న చాలామంది పిల్లలకు ఆమె పేరు శృతి అని కూడా తెలియదట. కేవలం ‘కమల్ హాసన్ కూతురు‘ అని మాత్రమే గుర్తుంచుకునేవారని నవ్వుతూ గుర్తు చేసుకున్నారు.చిన్నప్పుడు క్లాస్‌మేట్స్‌గా అల్లరి చేసిన ఈ ఇద్దరూ, ఇప్పుడు పవన్ సాదినేని దర్శకత్వంలో రాబోతున్న ‘ఆకాశంలో ఒక తార’ చిత్రంలో కలిసి నటించబోతున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్టుపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. దుల్కర్ సల్మాన్ సరసన శృతి హాసన్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుందని సమాచారం.



## రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలి : పవన్ కల్యాణ్



‘పెద్ది‘ సినిమా షూటింగ్ సమయంలో ప్రముఖ నటుడు రామ్‌చరణ్ గాయపడిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంపై ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. సినిమా చిత్రీకరణ సందర్భంగా రామ్‌చరణ్ గాయపడ్డారని తెలిసిందని పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు జనసేన పార్టీ ‘ఎక్స్‘ వేదికగా ట్వీట్ చేసింది.రామ్‌చరణ్ హీరోగా, బుచ్చిబాబు దర్శకత్వంలో ‘పెద్ది‘ చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30న విడుదల చేయాలని చిత్ర నిర్మాతలు భావిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. చిత్రీకరణ సందర్భంగా రామ్‌చరణ్‌కు స్వల్పగాయమైంది. ఆయన కంటి సమీపంలో చిన్న గాయం అయినట్లు తెలుస్తోంది. చిన్న గాయమేనని, కొన్నిరోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని తెలుస్తోంది. రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలని పలువురు ప్రముఖులు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

## వయసు కాదు కెమిస్ట్రీ ముఖ్యం.. అక్షయ్ కుమార్

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన రాబోయే చిత్రం ‘భూత్ బంగ్లా’లో కథానాయిక వామిక గబ్బితో నటిస్తున్న విషయంపై వస్తున్న విమర్శలకు స్పందించారు. తనకంటే వయసులో చాలా చిన్నవారైన హీరోయిన్లతో రొమాన్స్ చేయడంపై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చకు ఆయన ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. ఈ విమర్శలపై మాట్లాడుతూ.. సినిమాల్లో పాత్రల మధ్య కెమిస్ట్రీనే ప్రధానం తప్ప వయసు కాదని అక్షయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. కథ, దర్శకుడి విజన్ ప్రకారమే నటీనటుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. ఒక నటుడిగా విభిన్నమైన పాత్రలు పోషించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రేక్షకులు సినిమాను వినోద సాధనంగానే చూడాలని కోరారు.గత కొంతకాలంగా అక్షయ్ కుమార్ తన చిత్రాల్లో తన కంటే 20–30 ఏళ్లు చిన్నవారైన హీరోయిన్లతో నటిస్తున్నారని నెటిజన్లు విమర్శిస్తున్నారు. ఇప్పుడు ప్రియదర్శన్ దర్శకత్వంలో వస్తున్న ‘భూత్ బంగ్లా’లో కూడా యువ నటి వామిక గబ్బి హీరోయిన్‌గా ఎంపికవడంతో ఈ చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. చాలా కాలం తర్వాత అక్షయ్ కుమార్, ప్రియదర్శన్ కాంబినేషన్‌లో హారర్ కామెడీ జానర్‌లో ‘భూత్ బంగ్లా’ చిత్రం రాబోతోంది. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ ‘భూల్ భులైయా’ తరహాలోనే ఈ చిత్రం కూడా ఉండబోతోందని ప్రచారం జరుగుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో అక్షయ్, వామికతో పాటు ప్రముఖ హాస్యనటులు పరేష్ రావల్, రాజ్ పాల్ యాదవ్ కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## హైదరాబాద్‌లో వెలసిన ‘వారణాసి’..



దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ‘వారణాసి‘పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఒక భారీ సెట్‌కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. పవిత్ర పుణ్యక్షేత్రమైన వారణాసిలోని గంగా నది తీరాన్ని, అక్కడి పురాతన కట్టడాలను తలపించేలా ఈ సెట్‌ను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రంలో ఒక కీలకమైన సన్నివేశాన్ని వారణాసి నేపథ్యంలో చిత్రీకరించేందుకు రాజమౌళి ఈ ఏర్పాట్లు చేస్తున్నారని సినీ వర్గాల సమాచారం. తన సినిమాలలో లొకేషన్లకు, సెట్టింగులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే రాజమౌళి, ఈసారి కూడా తన మార్క్‌ను చూపిస్తున్నారు. ప్రపంచ యాత్ర (గ్లోబ్ ట్రాటింగ్) నేపథ్యంలో సాగే అడ్వెంచర్ కథ అయినప్పటికీ, అందులో భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా వారణాసిని జోడించడం విశేషం.ఈ సినిమాలో మహేశ్ బాబు ఒక సాహసికుడి పాత్రలో కనిపించనున్నారు. ఇందుకోసం ఆయన ఇప్పటికే పొడవాటి జుట్టు, గడ్డంతో సరికొత్త మేకోవర్‌లో సిద్ధమయ్యారు. ఆయన న్యూ లుక్ ఫొటోలు కూడా గతంలో వైరల్ అయ్యాయి. ప్రస్తుతం తన పాత్రకు అవసరమైన ఫిజిక్ కోసం కఠినమైన శిక్షణ తీసుకుంటున్నారు. భారీ బడ్జెట్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com